# సాగర్ కాలువలో యువకుడు గల్లంతు

కల్లూరు జనవరి 5 (సూర్య న్యూస్) : మండల పరిధి లోకవరం గ్రామానికి చెందిన పరిమితి శివ,(వయస్సు17) అనే యువకుడు ఆదివారం స్నేహితులతో కలిసి నాగార్జునసాగర్ కాలువ వద్ద సెల్ఫీ దిగుతుండగా ప్రమాదవశాస్తూ కాలుజారి కాలవలో పడి గల్లంతయ్యాడు. గల్లంతయిన యువకుడు కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. గల్లంతైన యువకుడుకి తండ్రి లేడు.తల్లి విజయ . విషయం తెలుసుకున్న గ్రామస్తులు కాలములో వెతగ్గా యువకుని ఆచూకీ తెలియలేదు.




# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి...






సోమవారం 6, జనవరి 2025 8 పేజీలు




## కొత్త సంవత్సరంలోనూ...

# కొనసాగుతున్న వేట

- జనవరి మొదటి వారంలోనే రెండు ఎన్కౌంటర్లు
- కంగారు పుట్టిస్తున్న కగార్
- కీలక నేతలే లక్ష్యంగా కూంబింగ్
- కంచుకోటలోకి చొచ్చుకుపోతున్న బలగాలు
- ఆందోళనలో ఆదివాసీలు

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- భద్రతా బలగాలు కొత్త సంవత్సరంలోనూ మావోయిస్టుల వేట కొనసాగిస్తూనే ఉన్నారు. గత సంవత్సరం జనవరి నెలలో మొదలైన ఎన్కౌంటర్ల పరంపర ఇంకా కొనసాగుతూ మావోయిస్టు పార్టీని కోలుకోలేని విధంగా దెబ్బ కొడుతూనే ఉంది. మావోయిస్టులు సురక్షిత ప్రాంతంగా భావించే అబూజ్మడ్ అడవుల్లోకి భద్రత బలగాలు చొచ్చుకు వెళ్తూ మావోయిస్టులను మట్టు పెడుతున్నాయి. కోర్ ఏరియాగా భావించి షెల్టర్ తీసుకున్న అబూజ్మడ్ అడవులను జల్లెడ పడుతూ ఆపరేషన్ కగార్ పేరిట ముప్పేట దాడులు నిర్వహిస్తూ మావోయిస్టులను కలవరపాటుకు గురి చేస్తున్నారు. 2025 జనవరి నెల మొదటి వారంలోనే రెండు ఎన్కౌంటర్లు చోటుచేసుకున్నాయి. ఒరిస్సా సరిహద్దున ఉన్న ఛత్తీస్గడ్ రాష్ట్రం గరియాబంద్ జిల్లాలో ఈ సంవత్సరం తొలి ఎన్కౌంటర్ కాగా ఈ ఘటనలో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. 2లో



## అడవులను కాపాడటం

# నేరమా...!

అక్రమాలకు సహకరించకపోతే వెన్నుపోటు తప్పదా...!

విధులు సక్రమంగా నిర్వహిస్తే ఓర్చుకోరా..!

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) - ఈ రోజుల్లో విధులు సక్రమంగా నిర్వర్తించిన ఆఫీసర్లు, ఉద్యోగులు దొరకడం చాలా అరుదనే చెప్పాలి. ఒకవేళ అదృష్టం కొద్ది దొరికి వారు తమ విధులను తూ.చ. తప్పకుండా నిర్వర్తించడం వారి ఉద్యోగానికే ఎసరు పెట్టినట్టవుతోందని పరిస్థితులు అర్థమవుతున్నాయి. అందులో భాగంగానే అటవీశాఖలో మణుగూరు రేంజ్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కూడా ఒకరు అని చెప్పాలి. ఈయన తమ విధుల్లో భాగంగా నిస్వార్థంగా అన్యాక్రాంతమవుతోన్న అటవీ భూమిని కాపాడుతుంటే కొన్ని పార్టీల నాయకులు అడ్డుకుంటున్నారు... అంతటితో ఆగకుండా ఆయన ఉద్యోగానికే అభద్రత భావం కల్పిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాలిలా ఉన్నాయి. 2వ పేజీలో...

# హాస్టల్ ఆకస్మిక తనిఖీ..



- నాణ్యమైన భోజనం అందించకపోతే చర్యలు తప్పవు
- అధికారులకు, కాంట్రాక్టర్లకు హెచ్చరికచేసిన ఎమ్మెల్యే మట్టా

కల్లూరు జనవరి 5 (సూర్య న్యూస్): ఆదివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానందతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణంలోని పరిశుభ్రత పారిశుధ్యం విద్యార్థులకు అందిస్తున్న భోజన వసతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠశాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న మెనూ, కాస్మోటిక్ ఛార్జీల వివరాలను విద్యార్థినీలతో మాట్లాడారు. డైట్ చార్జీలు పెంచిన తర్వాత మెనూను నాణ్యత ప్రకారం పాటిస్తున్నారా..?. లేదా?. హాస్టల్ పరిశుభ్రత ఎలా ఉందిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ , తరగతి గదులను స్వయంగా తిరిగి పరిశీలించారు. 2లో



# వియం బంజర్‌లో ఫ్లెక్సీల రగడ

కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు. 2లో

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని వియ్యం బంజర పోలీస్ స్టేషన్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. పెనుబల్లి మండలం వియ్యం బంజర్ రింగ్ సెంటర్లో మూడో తేదీన కాంగ్రెస్ నేత మట్టా దయానంద్ పుట్టినరోజు సందర్భంగా వియ్యం బంజర్ రింగ్ సెంటర్లో తమ నేతకు శుభాకాంక్షలు తెలుపుతూ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

- సోషల్ మీడియా సాక్షిగా.. బహిరంగ లేఖలు
- పని చేయని వారికి నామినేటెడ్ పదవులిస్తారా..?
- కష్టపడిన వారిని గుర్తించాలంటూ మండల కాంగ్రెస్ నాయకులు వేడుకోలు
- పునః పరిశీలించాలని ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డికి విన్నపం



## పార్టీకోసం పనిచేసేవారికే

# పదవులు ఇవ్వాలి...

కల్లూరు జనవరి 5(సూర్య న్యూస్) : ఎన్నికల ముందు కాంగ్రెస్ పరిస్థితి ఎట్లుండేది అందరికీ తెలిసిన విషయమే.కానీ ప్రతిపక్ష నాయకులను ఎదుర్కొంటూ చెక్కుచెదరని ఆత్మీయ విశ్వాసంతో కష్టకాలంలో పార్టీని అంటిపెట్టుకొని నమ్మకంతో పనిచేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను గుర్తించాలంటూ సోషల్ మీడియా సాక్షిగా మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వాట్సప్ గ్రూప్ లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డికి విన్నవించుకుంటున్న బహిరంగ లేఖ హల్ చల్ చేస్తుంది. 2లో

# నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారివారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులను అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు.

# విఎం బంజర్‌లో ఫ్లెక్సీల రగడ

మొదటి పేజీ తరువాయి

ఆదివారం ఉదయం విఎం బంజర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కొందరు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు, ఫ్లెక్సీలు నిలబెట్టేందుకు వాడిన గుంజలు ధ్వంసమై చేసి ఉండడం గమనించి నివ్వెర పోయారు. ఈ ఘటనపై వి య్యం బంజర పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఫిర్యాదు చేసారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# పార్టీకోసం పనిచేసేవారికే పదవులు ఇవ్వాలి...

మొదటి పేజీ తరువాయి

లేఖ సారాంశం.. రెండు రోజుల క్రితం ఖమ్మం పార్లమెంటు సభ్యులు కల్లూరు మండలానికి చెందిన ఓ నేతకు టెలికమ్యూనికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నామినేటెడ్ పదవి ఇవ్వడం జరిగింది. దాన్ని మరొకసారి పునః పరిశీలించాలని వేడుకుంటున్నట్లు తెలుస్తుంది. స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ఆదేశాల మేరకు పార్లమెంటు ఎన్నికల్లో తమరి గెలుపు కోసం సైనికుల పనిచేశామని కానీ మీరు తీసుకున్న నిర్ణయం మమ్మల్ని నిరాశ, నిస్పృహలకు గురిచేసిందని ఆవేదన చెందుతున్నట్లు తెలిపారు. మీరు ఎవరికైతే నామినేటెడ్ పదవి ఇచ్చారో ఆ వ్యక్తి ద్వంద వైఖరితో పనిచేసి మీ గెలుపులో ఎటువంటి నైతిక బాధ్యత వహించలేదని ఆ విషయాన్ని వారి ఊరిలో ఎవరిని అడిగినా చెప్తారనేది దాని సారాంశం. మండలంలో జరిగే పార్టీ కార్యకలాపాలలో కూడా చురుగ్గా పాల్గొనడని అన్నారు. అటువంటి వ్యక్తికి పదవిలిచ్చి క్షేత్రస్థాయి నాయకులకు కార్యకర్తలకు తప్పుడు సంకేతాలను వెళుతున్నాయని ఆవేదన చెందుతుందన్నట్లు తెలుస్తుంది. వాస్తవంగా ఏం జరిగిందో తెలియదు గానీ కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తి జ్వాలలు రేగుతున్నాయనేది సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుతో అర్థమవుతుంది. ఈ పోస్టుతో ఎటువంటి పరిణామాలకు దారితీస్తుందో వేచి చూడాల్సిందే...

# హాస్టల్ ఆకస్మిక తనిఖీ..

మొదటి పేజీ తరువాయి





విద్యార్థినీలకు అందుతున్న వైద్య సహాయం గురించి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్ లో నిర్వహిస్తున్న పనుల వివరాలకు సంబంధించిన రిజిస్టర్లు పరిశీలించారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే పిల్లలు ఆరోగ్యంగా ఉండి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ ఛార్జీలను రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని కానీ ఎవరైనా పిల్లలకు అందించే భోజనం విషయంలో నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవని అధికారులను కాంట్రాక్టర్లను హెచ్చరించారు. వంటకాలు రుచికరంగా వండేందుకు సరిపడా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. హాస్టల్లో ఉన్న పలు సమస్యలపై ఆరా తీశారు. పిల్లలకు అసౌకర్యంగా ఉండే పరిస్థితి రాని వద్దని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల వాతావరణం ప్రశాంతంగా ఉన్నప్పుడే పిల్లలు విద్యపై దృష్టి సారిస్తారని అన్నారు. పాఠశాలకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సిబ్బందిని కోరారు. నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీ లో గళమెత్తిటమే కాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ పరిష్కార మార్గ దిశగా పనిచేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏ యం సీ చైర్మన్ భాగం నీరజదేవి, సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు పాప బత్తిని నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యంబాబు, భాగం ప్రభాకర్ చౌదరి, మట్ట రామకృష్ణ, తోట సుబ్బారావు, ఎంపీడీవో చంద్రశేఖర్, నాయకులు కార్యకర్తలు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరంలోనూ....కొనసాగుతున్న వేట

మొదటి పేజీ తరువాయి

జనవరి 4వ తారీఖు నారాయణపూర్ జిల్లాలోని అబూజ్మడ్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఇద్దరు పురుష మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఘటనలో ఒక జవాను మృతి చెందాడు. గత సంవత్సరం జనవరి నెల నుండి డిసెంబర్ నెల వరకు జరిగిన ఎన్కౌంటర్లలో 217 మంది మావోయిస్టులు మృతిచెందారు. గత సంవత్సరం జరిగిన ఎన్కౌంటర్లలో కీలక నేతలతో పాటు పార్టీ సభ్యులను కూడా అధిక సంఖ్యలో కోల్పోవడంతో మావోయిస్టు పార్టీ కుదేలైనట్లే కనిపిస్తోంది. మళ్లీ ఈ సంవత్సరం మొదటి నుండే మావోయిస్టులు భద్రతా బలగాలకు చిక్కి మృత్యువాత పడుతుండడంతో మావోయిస్టులు తమ తప్పిదాలను తరచి చూసుకోవాలేమోనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దండకారణ్యంలో ఒకపక్క మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ఎన్కౌంటర్లు జరుగుతుండగా మరొకపక్క అటవీ ప్రాంతాలలో భద్రతా బలగాల క్యాంపులను ఏర్పాటు చేస్తూ ఆ ప్రాంతాలపై పట్టు పెంచుకుంటున్నారు. అయితే క్యాంపులను మావోయిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ నూతన క్యాంపులపై రాకెట్ లాంచర్లతో దాడులు జరుపుతున్నారు. మావోయిస్టు పార్టీకి చెందిన కీలక నేత మడివి హిడ్మా సొంత గ్రామం పువ్వర్తి తో పాటు ఆ ప్రాంతంలోని కవరగట్ట, జీడిపల్లి, ధర్మారం గ్రామాలలో బేస్ క్యాంపులను ఏర్పాటు చేసి మావోయిస్టు కార్యకర్తలపాలకు చెక్ పెడుతున్నారు.

### కంగారు పుట్టిస్తున్న కగార్

నూతన క్యాంపుల ఏర్పాటుతోపాటు ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులకు కంగారు పుట్టిస్తున్నారు. ఐదు రాష్ట్రాలలో విస్తరించి ఉన్న దండకారణ్యాన్ని తమ సేఫ్ జోన్ గా మార్చుకున్న మావోయిస్టులకు ప్రస్తుతం ఆ ప్రాంతంలోనే నిలువ నీడ లేకుండా పోతుంది. మావోయిస్టు కీలక నేతలే లక్ష్యంగా భద్రత బలగాలు కంచుకోటలోకి చొచ్చుకు వెళుతూ వరుస ఎన్కౌంటర్లతో మావోయిస్టులపై విజయం సాధిస్తున్నాయి. గత సంవత్సరం పి ఎల్ జి ఏ వారోత్సవాల సందర్భంగా మావోయిస్టులు విడుదల చేసిన లేఖలో జరిగిన తప్పులను సరిదిద్దుకొని పార్టీని నిర్మాణాత్మకంగా ముందుకు తీసుకు వెళ్తామని తెలిపారు కానీ ప్రస్తుతం జరుగుతున్న ఎన్కౌంటర్లు చూస్తే తప్పులు సరిదిద్దుకోవడం కాదు గాని వారు ఆత్మరక్షణలో పడినట్లుగా తెలుస్తోంది.

### ఆందోళనలో ఆదివాసీలు

ఆపరేషన్ కగార్ పేరిట దండకారణ్యంలో జరుగుతున్న ఎన్కౌంటర్లు, పోలీసుల నిరంతర కూంబింగ్ వల్ల ఆ ప్రాంతంలో నివసించే ఆదివాసీలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగే పోరు వల్ల ఆదివాసీలు నలిగిపోతున్నారు. కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం అనే సామెత లాగా తయారయింది దండకారణ్యంలోని ఆదివాసీల పరిస్థితి. దైనందిన జీవనం గడపడానికి అడవికి వెళితే ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అటవీ గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని నిర్ణయంతో రహదారులు తదితర మౌలిక సదుపాయాలు కల్పించినప్పటికీ ఆదివాసీలకు యుద్ధం భయం మాత్రం పోవడం లేదు. ప్రచ్ఛన్న యుద్ధం ద్వారా తమను నష్టపరచవద్దని ఆదివాసీలు వేడుకుంటున్నారు.

# అడవులను కాపాడటం నేరమా...!

మొదటి పేజీ తరువాయి

అశ్వాపురం మండల పరిధిలోని మనుబోతులపాడు సెక్షన్ వేములూరు బీట్ అటవీ భూములను ఆదివాసీ వలన గిరిజనులు రేగులగండి, సంతోష్ గుంపు, గుండ్లమడుగు, వేములూరు, పాత గుంపు, అయితయ్య గుంపు గ్రామాల్లో ఉన్న కుటుంబాలు అటవీ భూములను చేసి పోడు భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సాగు చేసుకునే క్రమంలో మిగిలిన అటవీ భూమిని అన్యాక్రాంతం చేసే ఉద్దేశ్యంతో పోడు కొడుతున్న సమాచారం అటవీశాఖ అధికారులకు తెలిసింది. వారు సగం చేసుకున్న భూములు మినహాయించి, నూతనంగా వ్యవసాయ భూములుగా మారుస్తున్నారు. ఈ క్రమంలో వాటికి అడ్డుకట్ట వేసేందుకు ఆ ఎఫ్ఎస్ఓ కందకాలు తీయించి, ప్లాంటేషన్ వేయడానికి సన్నాహాలు చేశారు. ఈ దరిమిలా ఆయన్ను అడ్డుకుంటూ ట్రెంచ్ పూడ్చివేసి కొందరు రాజకీయ నాయకులు, పోడుదార్లు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఆ అధికారికి అటవీ భూములు కాపాడాల్సిన బాధ్యత ఉందా లేదా అనే సందేహం కలిగిస్తున్నారు ఈ ద్రోహులు పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా ప్రజా ప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు, యువజన సంఘాలు, విద్యావంతులు సహకారం ఉంటేనే తప్ప అడవులను కాపాడడం సాధ్యం కాదని ఆ అధికారి మొరపెట్టుకుంటున్నారు.

### నిశితంగా పరిశీలించినట్లయితే....

దాదాపు ఐదు వేల హెక్టర్లలో విస్తరించి ఉన్న ఈ అడవుల్లో పులులు, మనుబోతులు, ఇంకా ఏమైనా జంతువులు ఉన్నాయా ..? ఫారెస్ట్ అధికారులు, వలన గొత్తి కోయల మధ్య పరస్పరంగ ఘర్షణలు ఎందుకు చోట చేసుకుంటున్నాయి...? అనే ప్రశ్నలు తరచుగా తలెత్తుతున్నాయి. గుండ్లమడుగు, సంతోష్ గుంపు, వేమూలూరు, పాత గుంపు నాగేశ్వర్రావు గుంపు, ఐతయ్య గుంపు పిచ్చుకలపాడు గుంపు, రేగులగండి గుంపుల్లో సుమారు 200 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. వీరికి దాదాపు 1,500 నుంచి 2వేల ఎకరాల్లో పోడు వ్యవసాయం చేస్తున్నారు. కొండలు తప్ప చదునుగా ఉన్న ప్రతి అటవీ భూమి వీరి కబ్జా కోరల్లో ఉంది. నీళ్లు కనపడితే చాలు వరి గింజలు చల్లుతారు... ఫారెస్ట్ వారు అడపా దడప కొన్ని రోడ్ సైడ్ ప్లాంటేషన్ చేస్తే దాన్ని విధ్వంసం చేసి కొల్లగొడతారు. ఫారెస్ట్ వారు ఉన్నతాధికారులను అటువైపు రానివ్వకుండా చూసుకుంటారు. కొత్తగా రెండు క్వార్టర్స్ ను వేమూలూరు వాగు పక్కన నిర్మించారు. ఇంకా ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. ఈ అటవీ వినాశనాన్ని చూసి ఇక్కడ పోడు జరగకూడదనే మంచి సంకల్పంతో అక్కడ ఉన్న వలన గొత్తి కోయలతో రెండు నెలలుగా చర్చించి వారిని ఒప్పించి వారు ఊరు పక్కన, ఫారెస్ట్ ప్లాంటేషన్స్ అడవి పక్కన ఉండేటట్లు కందకాలు సూచించిన ప్రదేశాల్లో కొట్టించారు. కానీ ఈ మధ్యలో ఒక పార్టీ వారు ర్యాలీ పేరుతో వలన గొత్తి కోయలను రెచ్చ గొట్టి మరల కందకాలను పూడ్చే పనిలో పడ్డారు. అడవి అనేదే ఉండొద్దనే వారి దురుద్దేశ్యం కాబోలు.. అక్కడ కొంతమందికి అసలే పోడు లేదు ఉన్న వారికి 30ఎకరాలు వరకు ఉందని సమాచారం. ఒకవేళ ప్లాంటేషన్ వేస్తే ప్లాంటేషన్ లో పోయే వారికీ అక్కడ ఎక్కువ భూమి ఉన్న వారి దగ్గర నుండి తీసుకోవచ్చు కదా అని పలువురు మేధావులు సూచిస్తున్నారు. అలా కాకుండా మొత్తం ఆపండి, అన్యాయమని మరో వర్గం వాదిస్తోంది. స్వయంగా పోడుదారులే గెట్టు పెట్టి ఎక్కడ నుండి ప్లాంటేషన్ వేయాలో అటవీశాఖ వారికి సూచించారని తెలిసింది. కాబట్టి ఈ విషయంలో మీడియా, రాజకీయ పార్టీలు కూడా అడవిని కాపాడే విషయంలో ఫారెస్ట్ స్టాఫ్ కు సహకరించకపోతే కొండలే మిగులుతాయని అడవి అనేదే ఉండకపోవచ్చని మరి కొంతమంది విద్యా వంతులు వాదిస్తున్నారు.

# రేపు వినాయకపురంలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక..

**విద్యుత్ శాఖ ఏఈ రమేష్..**



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** – నియోజకవర్గంలోని వినాయకపురం గ్రామంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ లో ఈనెల 7 తేదీన దమ్మపేట అశ్వరావుపేట విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఉదయం 10 గంటల నుండి సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ ఎన్ వి వేణుగోపాల చారి ఆధ్వర్యంలో సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని గండుగలపల్లి విద్యుత్ ఏ ఈ రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రమంలోనే వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# టెలికం బోర్డు అడ్వైజరి కమిటీ సభ్యుల నియామకం

**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** టెలికం బోర్డు అడ్వైజరి కమిటీ సభ్యులుగా బోదాస్ కనకరాజు, రీజనల్ ట్రాన్స్పోర్ట్ అథారిటి కమిటీ సభ్యులుగా బాదర్ల జోషి నియమించబడ్డారు. ఈ సందర్భంగా మండలపరిధిలోని మంత్రి పొంగులేటి కాంప్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు కష్టపడి పని చేసిన వారికే పదవులు ఇవ్వడం హర్షణీయమన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి భవిష్యత్‌లో కూడా అవకాశాలు కల్పిస్తామన్నారు. అనంతరం ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి తమపై నమ్మకం ఉంచి అడ్వైజరి బోర్డు సభ్యులుగా తమను నామినేట్ చేసిన ఖమ్మం ఎంపీ రాం సహాయం రఘురాం రెడ్డి, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు ఆళ్ళ మురళి తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి



వారధిగా తమ సేవలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, పెదబాబు, సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంత్ రావు, కౌన్సిలర్ రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, పాల్వంచ మండల అధ్యక్షులు కొండ వెంకన్న, పూనెం శ్రీను, పోస్ట్ ఆఫీస్ వాసు, కేకే శ్రీను, మాసూద్, బాలపాసి, విప్లవరెడ్డి, పాల సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కూనంనేని చిత్రపటానికి పాలాభిషేకం

**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి ఎస్.కె .సాబీర్ పాషా ఆదేశాల మేరకు 22వ వార్డు యాకూబ్ పాషా ఆధ్వర్యంలో కొత్తగూడెం మున్సిపాలిటీని కార్పొరేషన్



చేయించినందుకు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చిత్రపటానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎండి యాకూబ్, వార్డు సెక్రటరీ ఎండి ఇర్ఫాన్ అలీ, వార్డ్ మహిళా సంఘ నెంబర్ షమీం, అజ్జు, అక్రమ్ పాషా, అబ్దుల్ సలాం, మురాద్, జహీర్, సబుధర్, మహబూబ్, అంతరపు కృష్ణ, మహిళా కార్యకర్తలు, వార్డు పెద్దలు పాల్గొన్నారు.

# మెగా హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

### 250 మందికి పరీక్షలు, ఉచిత మందులు పంపిణీ..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రముఖ న్యూస్ ఛానల్ బిగ్ టీవీ ఆధ్వర్యంలో సత్తుపల్లి ఎన్వీఆర్ హాస్పిటల్స్ సౌజన్యంతో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఉచితంగా హెల్త్ క్యాంపును అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షలను చేయించుకున్నారు. శిబిరంలో ఉన్నటువంటి ప్రతి డిపార్టుమెంటును ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల ప్రజల శ్రేయస్సు కోసం ప్రజలకు సేవ చేసే దిశలో బిగ్ టీవీ ఎన్వీఆర్ హాస్పిటల్స్ వారు సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ క్రమంలోనే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన బిగ్ టీవీ రిపోర్టర్ కొండ పర్వ వినోద్ కుమార్, యాజమాన్యం, ఎన్వీఆర్ హాస్పిటల్స్ యాజమాన్యాలను ఆయన అభినందించారు ఏర్పాటుచేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంపులో 250 మందికి పరీక్షలు నిర్వహించి సంబంధించిన వ్యాధులకు మందులను ఉచిత పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల రాంబాబు, చిన్నశెట్టి యుగంధర్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కెవి సత్యనారాయణ, పర్వతనేని ప్రసాద్, యువ నాయకుడు చామర్తి గోపి శాస్త్రి, పసుమర్తి వీర రాఘవులు, ఏఎన్ టియుసి మండల అధ్యక్షుడు రొయ్యల కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్న శెట్టి చిట్టిబాబు, ఉద్యమ నేత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, చిన్న శెట్టి గోపి, యువ నాయకుడు సాయిల నరసింహారావు, జెట్టి వెంకటేశ్వరరావు, ఎన్వీఆర్ హాస్పటల్ సిబ్బంది, బిగ్ టీవీ యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులను మరోసారి ధగా చేసిన కాంగ్రెస్

### రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి దగా చేసిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. రైతుబంధు పెట్టుబడి సాయాన్ని పెంచుతామని, రైతుభరోసాకు ఏటా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. శనివారం జరిగిన



మంత్రివర్గ సమావేశంలో మాత్రం రైతుల ఆశలను అడియాసలు చేసిందన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి ప్రతీ సీజన్ లో రూ.7,500 ఇస్తామని చెప్పి రూ 6 వేలకు కుదించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రుణమాఫీని సగం మందికి కూడా ఇవ్వలేదని, బోనస్ ఇస్తామన్న హామీ బోగస్ అయ్యిందని, పంట భీమా పత్తా లేదని రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ లబ్ధి పొందాలని రైతు భరోసా డ్రామా మొదలు పెట్టారని కానీ రాష్ట్ర రైతులు మీరు చేస్తున్న నమ్మకద్రోహాన్ని క్షమించరని, త్వరలో జరగనున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతారని కామేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టో లో రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం కోత లేకుండా పూర్తి స్థాయిలో రైతు భరోసా చెల్లించాలని డిమాండ్ చేశారు.

# మళ్లీ సెంట్రల్ లైటింగ్ పనులకు బ్రేక్..

### పత్తాలేని కాంట్రాక్టర్.. పట్టించుకోని అధికారులు..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )–** పట్టణంలో అరా కొరగా మొదలుపెట్టిన సెంట్రల్ లైటింగ్ పనులు మధ్యలోనే ఆగిపోవడంతో పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ 5 కోట్ల వ్యయంతో ప్రారంభించిన సెంట్రల్ లైటింగ్ పనులు అసలు పూర్తి అవుతాయా లేదా అనే సందేహములో పట్టణ ప్రజల అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే సెంట్రల్ లైటింగ్ పనులు నత్తనడకన నడుస్తున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పట్టణ అభివృద్ధి కోసం సెంట్రల్ లైటింగ్ కోసం ప్రభుత్వంచే నిధులను మంజూరు చేయించి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం మారడంతో కొంత ఆలస్యం అయినప్పటికీ తూతూ మంత్రంగా మొదలుపెట్టిన



సెంట్రింగ్ లైటింగ్ పనులు పనులు మొదలు పెట్టిన కొన్ని రోజులకే హఠాత్తుగా పనులు ఆగిపోవడానికి గల కారణాలు తెలిపే అధికారులు గానీ.. సంబంధిత కాంట్రాక్టర్ గాని పత్తా లేకపోవడంపై ప్రజలు గుర్రుగా ఉన్నారు. మండల కేంద్రంలో అధిక సంఖ్యలో మండల నాయకులు ఉన్నప్పటికీ సెంట్రల్ లైటింగ్ పనుల నిర్లక్ష్యంపై పట్టించుకునే నాధుడే లేడని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఆగిపోయిన పనులను మొదలుపెట్టి పట్టణ అభివృద్ధికి సహకరించాలని ప్రజల కోరుతున్నారు.

# ఓణీల అలంకరణ వేడుకల్లో పాల్గొన్న డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య

**శ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ మండల కేంద్రంలో మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ మేన కోడళ్ళు సాన్వి స్నేహల్ ఓణీల అలంకరణ వేడుకల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ ఛైర్మెన్ కొత్వాల



శ్రీనివాసరావు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల పెటిక పురగిరి క్షత్రియ సంఘం ఆత్మీయ సమ్మేళనం

### పాల్గొన్నఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలో వెన్నెల జలపాతం అర్బల్ పార్కులో నిర్వహించిన మండల పెరిక పురగిరి క్షత్రియ సంఘం ఆత్మీయ సమ్మేళ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



హాజరైయ్యారు. అనంతరం పెటిక సంఘం నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరితో ఒక కుటుంబ సభ్యుల ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అందరి ఆశీస్సులు వలన భారీ మెజారిటీతో పినపాక నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలుపొందానని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానని, పెటిక సంఘంలో కూడా ఎవరైనా నిరుపేదలు ఉంటే వారిని తన దృష్టికి తీసుకు రావాలని వారికి తప్పకుండా ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు. ఆత్మీయ సమ్మేళ కార్యక్రమాన్ని నిర్వహించిన పెటిక సంఘం నాయకులకు, పెటిక సంఘం కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు, ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెటిక సంఘం అధ్యక్షులు గోపాలకృష్ణ , పెటిక సంఘం నాయకులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని మల్లెల మడుగు గ్రామపంచాయితీ మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దానూరి అబ్బయ్య వర్ధంతి సందర్భంగా వారి స్మారక స్థూపానికి, వారి చిత్రపటానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళు



లర్పించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కో ఆప్షన్ మాజీ సభ్యులు కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న తుళ్లూరి



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వాపురం మండల కాంగ్రెస్ నాయకులు మండల కో ఆప్షన్ సభ్యుల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎస్ కే కధీర్ కూతురు వివాహ వేడుకల్లో వధు –వరులను ఆశీర్వాదించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ మహిళా నాయకులు పోలేబోయిన శ్రీవాణి, మణుగూరు వైస్ ఎంపీపీ కేవి రావు, అశ్వాపురం మండల నాయకులు ముత్తినేని వాసు, వేములపల్లి రమేష్, వలబోజు మురలీకృష్ణ, మహిళా నాయకురాలు మోర్చినేని చంద్రకళ,నియోజకవర్గ కాంగ్రెస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మల్లెం కరణ్, యువజన విభాగం మండల ఉపాధ్యక్షుడు భూక్యా సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన బిటిపిఎస్ సిఈ బిచ్చన్న



**మణుగూరు, సూర్య (మేజర్న్యూస్)–** మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని భద్రాద్రి పవర్ ప్లాంట్ సిఈ బిచ్చన్న మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పూల గుచ్చాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎస్ ఈ రాంప్రసాద్ ఉన్నారు.

## అభినయ్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)–** మణుగూరు పరిధిలో బొంబాయి కాలనీ కి చెందిన ఆటో డ్రైవర్ విజయ్ కుమారుడు నీల అభినయ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆదివారం ఆయన పార్థివ దేహానికి శాసనసభ్యులుపాయం వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ఆర్థిక సాయం చేసారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సద్గురు సంత్ సేవా లాల్ మహారాజ్ భవానికి గద్దెల నిర్మాణము భూమి పూజ

### హాజరైన ఎమ్మెల్యే పాయం



**అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్) –** మండల కేంద్రంలోని డిసిసి బ్యాంక్ వెనుక గల భూమిలో బంజారాల కుల దైవమైన శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవా లాల్ మహారాజ్ కీ, మేరమ్మ భవాని కి గద్దెల నిర్మాణము కార్యక్రమములో భాగంగా భూమి పూజా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత, అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సేవా లాల్ సేన ధర్మజాగరణ అధ్యక్షులు దారవాత్ సక్రు సాదు, అశ్వాపురం మండల సేన అధ్యక్షులు గుగులోత్ మోహన్ నాయక్,సేవా లాల్ సేన మండల అడ్వైజరీ కమిటీ అధ్యక్షులు గుగులోత్ వీరాస్వామి,పాద్య కేశవ, మణుగూరు మండల సేవా లాల్ సేన మహిళ అధ్యక్షురాలు ఇస్లావత్ ద్వాలి, తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సిపిఐ శ్రేణుల సంబురాలు





### కార్పొరేషన్ ఏర్పాటుపై వెల్లువెత్తిన ఆనందం

### బాణాసంచా కాల్చి చిందేసిన నాయకులు కార్యకర్తలు

### అభివృద్ధి కాముకుడు కూనంనేని

### కార్పొరేషన్ ఏర్పాటుతో అవదులులేని అభివృద్ధి సాధిస్తాం

### కార్పొరేషన్ కల సాకారం చేసుకున్న నేత 'కూనంనేని'

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం, పాల్వంచ జంట పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామాలను కలుపుతూ రాష్ట్ర ప్రభుతం కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఏజెన్సీ ప్రాంతాలకు జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెం కార్పొరేషనుగా మార్పు చెందుతుండటంతో నగరాలకు ధీటుగా అన్నిరంగాల్లో అభివృద్ధి చెంది అవకాశాలు మెరుగుపడే అవకాశాలు ఏర్పడనున్నాయి. కార్పొరేషన్ ఏర్పాటుపై పట్టుబట్టి సాధించిన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుకు అన్ని వర్గాల ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. కార్పొరేషన్ ప్రకటన వెలువడటంతో సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం సంబరాలు జరిపారు. బాణ సంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు, స్వీట్లు పంచి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు ఎమ్మెల్యే కూనంనేని కల అని, కార్పొరేషన్ ఏర్పాటుపై ద్రుష్టి సారించిన కూనంనేని ఏడాది కాలంగా ప్రభుత్వ పెద్దలతో జరిపిన చర్చలు, సంప్రధింపులు ఫలితాన్నిచ్చాయని అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటై వల్ల జంటపట్టణాలు, సుజాతనగర్ మైదాన ప్రాంత గ్రామాలతోపాటు పరిసర పాతాలు సమగ్రంగా అభివృద్ధి సాధిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, మాచర్ల శ్రీనివాస్, పొలమూరి శ్రీను, దుర్గ, ధర్మరాజు, సత్యనారాయణాచారి, రామమూర్తి, యాకుబ్, బండి రమేష్, ఖయూమ్, లక్ష్మి, అజయ్, యాంద్ర మహేష్ పాల్గొన్నారు.

## ఏఎంసి కాలనీ ఓటర్ల కు ఒకే ఎలక్షన్ బూత్ ఏర్పాటు చేయాలి

### జిల్లా అధ్యక్షులుఅల్లాడి జయరాజ్...



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్ ) –** భద్రాచలం పట్టణంలో ఏఎంసీ కాలనీ ఓటర్లకు ఒకటే ఎలక్షన్ బూత్ ఏర్పాటు చేయాలని దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజు అన్నారు.ఆదివారం ఏ ఎం సి కాలనీలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏఎంసి కాలనీ ఏర్పడి గత 20 సంవత్సరాలు గడుస్తున్న ఆ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టకపోవడం దారుణమన్నారు. కాలనీ నివాసులు పంచాయితీ అధికారుల దృష్టికి తీసుకపోయినప్పటికీ పట్టించు కోక పోవడం సోషనీయమన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, మురుగు వాసన వలన దోమలు ఎక్కువై కాలనీ ప్రజలు డెంగీ, మలేరియా, విష జ్వరాల బారిన పడుతున్నారని వెంటనే డ్రైనేజీ లు నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.అంతేకాకుండ ఇక్కడ నివసిస్తున్న కాలనీ ప్రజలు ఓటు వినియోగం కొరకు 161,162 ఎలక్షన్ బూతులు ఏర్పాటు చేసి ఉన్నారు.ఈ కారణంగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఎక్కడ ఓటు వినియోగించుకోవాలో అర్థం కాక తికమాక పడుతున్నారని, కనుక కాలనీ ప్రజలు ఓటు వినియోగించుకోవడానికి రెండు ఎలక్షన్ బూత్ లు కాకుండా ఒకటే ఎలక్షన్ బూతుగా ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఏఎంసీ కాలనీ ఓటర్లు పడుతున్న ఇబ్బందుని స్థానిక ఎమ్మెల్యే , ఎమ్మార్వో , కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి ఏ ఏం సి కాలనీలో ఉన్న1 61, 162 ఎలక్షన్ బూత్ లను ఒకేఎలక్షన్ బూత్ గా ఏర్పాటు చేసి ఏఎంసీ కాలనీ ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధముగా చర్యలు చేపట్టాలని దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజు కోరారు.ఈ కార్యక్రమంలో రాజు, కృష్ణ, ఉదయ్, కిరణ్, శీను, శాంతి, ఏసు, సామేలు, శ్యాము, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన కూనంనేని







### హైద్రాబాద్లో వరుసభేటీలతో ఎమ్మెల్యే బిజీ బిజీ

### కార్పొరేషన్, విమానాశ్రయం ఏర్పాటు నా చిరకాల వాంఛ ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం టౌన్, పాల్వంచ పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని కొన్నిగ్రామాలను కలిపి కార్పొరేషన్ గా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడటంతో అందుకు కృషి చేసిన కొత్తగుడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. హుటాహుటిన హైద్రాబాద్ వెళ్లిన కూనంనేని మంత్రులతో వరుసబెట్టి సమావేశమయ్యారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వర్రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను కలుసుకొని పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం ప్రాంతం అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు వల్లే సాధ్యమని గుర్తించి ఏడాదికాలంగా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఒప్పించి కార్పొరేషన్ సాధించడం జరిగిందని, ఇది కొత్తగూడెం నియోజకవర్గం మరింత అభివృద్ధి సాదించేందుకు దోహదపడుతుందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులకు కూనంనేని కృతజ్ఞతలు తెలిపారు.

### నియోజకవర్గంలో త్వరలో విమానాశ్రయం :

గరీబీపేట కేంద్రంగా త్వరలో విమానాశ్రయం ఏర్పాటుకు జరగబోతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. విమానాశ్రయం స్థలం సర్వే చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎయిర్పోర్ట్ అథారిటీకి రూ 38 లక్షలు మంజూరు చేసిందని కూనంనేని తెలిపారు. ఎయిర్పోర్ట్ ఏర్పాటుపై ప్రేత్యక దృష్టి సారించి ఆనతికాలం ఎయిర్పోర్ట్ ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో వెనుకడుగువేసేది లేదన్నారు, అనునిత్యం శ్రమించి ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు.

# కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లుకు సన్మానం



ఖమ్మం టౌన్, సూర్య న్యూస్: కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా ఐ ఎన్ టీ యు సి ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక ఎంబి గార్డెన్స్ లో జరిగింది. ఖమ్మం నగరంలోని 16 డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు ను సన్మానించారు. జిల్లా ఐ ఎన్ టీ యు సి అధ్యక్షులు కొత్త సీతారాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి 26 సంఘాల సంఘటిత , అసంఘటిత రంగాలకు చెందిన బాధ్యులు, జిల్లా భాద్యులు ఐ ఎన్ టీ యు సి మండల ప్రెసిడెంట్లు హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనయుడు, రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగంధర్, ఐ ఎన్ టీ యు సి ఏపీ తెలంగాణ, జనరల్ సెక్రటరీ లు నాగన్న గౌడ్ , ఎస్ ఏ జలీల్ పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే





ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్

మండల పరిధిలోని గార్లవోడ్డు గ్రామంలోని స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఆదివారం నాడు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బిటుకూరి నాగరాజు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోవడం జరిగిందని అన్నారు. ఆ స్వామి వారిని ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య లాలు నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మాజీ ఎంపీటీసీలు లచ్చిరాం, వరశంకర్ ప్రసాద్, గార్లఓడ్డు ఉపసర్పంచ్ మజీద్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డా కేర్ హెూమియోపతి ఉచిత మెడికల్ క్యాంప్





ఖమ్మం (సూర్య బ్యూరో): ఖమ్మం వైరారోడ్ లోని ఆర్సిఎం చర్చ్ లో ఆదివారం 'డా కేర్ హెూమియోపతి' ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వై గణేష్ మాట్లాడుతూ డా కేర్ హెూమియోపతి సిఎండి ఏఎం రెడ్డి సహకారంతో ఉచితంగా క్యాంప్ నిర్వహించి వైద్యం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు . హెూమియో వైద్యం ద్వారా అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు చక్కటి పరిస్కారం లభిస్తుందన్నారు . ఈ క్యాంప్ ఏర్పాటు లో సహకరించిన ఫాస్టర్ సురేష్ కుమార్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు . వారితో పాటు ఖమ్మం బ్రాంచ్ పిఆర్ఓ సిహెచ్ వెంకటేశ్వర్లు , ఫార్మాసిస్ట్ ఆశ కుమారి , సుష్మిత , చర్చ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గౌడ్‌లు రాజకీయంగా చైతన్యమంత మవ్వాలి

-గౌడ్ ల సంక్షేమానికి కృషి : నాయుడు సత్యనారాయణ గౌడ్

- గౌడ సంఘాలన్నీ ఐక్యమవ్వాలి: బాలసాని

-జిల్లావ్యాప్తంగా గౌడ సంఘాలన్నింటిని ఒకే వేదిక మీదకు తెచ్చేందుకు కృషి చేస్తాం : అమరగాని





ఖమ్మం (సూర్య బ్యూరో):

గౌడ్ ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని , వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్ అన్నారు . శ్రీ బాలాజీ ఎస్టేట్స్ కార్యాలయంలో ఖమ్మం జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో నాయుడు సత్యనారాయణ గౌడ్ ను ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అయన మాట్లాడుతూ గౌడ్ యొక్క సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని , గౌడన్నల సమస్యలు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌడన్నలు అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవాలని , పార్టీలకతీతంగా సంఘటితం కావాలని ఆయన పిలుపునిచ్చారు . బీసీ గణన పూర్తయ్యాక మెజారిటీ స్థానాలు బీసీలకు కేటాయించనున్నట్లు అయన తెలిపారు . ఖమ్మం జిల్లా నుండి గౌడ బిడ్డను చట్టసభలకు పంపుదామని , దానికి అందరూ సహకారం తీసుకోవాలన్నారు . పెండింగ్ లో ఉన్న గౌడన్నల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు . మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ అన్ని గౌడ సంఘాలను ఏకం చేసి గౌడ్ ల ఐక్యత ధ్యేయంగా పనిచేయాలన్నారు . గౌడ విద్యార్థుల వసతి కోసం త్వరలోనే గౌడ హాస్టల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించుకుంటామన్నారు .గౌడ లను సంఘటిత పరుస్తూ అన్ని రంగాల్లో మన వారి అభివృద్ధి ధ్యేయంగా గోపా పనిచేయాలన్నారు . గౌడ సంఘం రాష్ట్ర నాయకులు అమర గాని వెంకన్న గౌడ్ మాట్లాడుతూ గౌడన్న లు సర్వాయి పాపన్న స్ఫూర్తితో ముందుకెళ్లాలన్నారు . తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ కత్తి నెహ్రూ గౌడ్ మాట్లాడుతూ సమాజంలోని వివిధ రంగాల వృత్తి నిపుణులును ఐక్యం చేస్తూ విద్యా, ఉద్యోగ , ఉపాధి మరియు రాజకీయ రంగాలలో గౌడ్ అన్నలు నిర్మాణాత్మక పాత్ర పోషించాలని అన్నారు . ఈ కార్యక్రమం లో గౌడ సంఘం నాయకులు పోతగాని కృష్ణారావు గౌడ్ , రేఖల భాస్కరరావు గౌడ్ , వడ్డెబోయిన నరసింహారావు గౌడ్ , వత్సవాయి రవి గౌడ్ , నూతి సత్యనారాయణ గౌడ్ , బోడపట్ల వెంకన్న గౌడ్ , శ్రీనివాసరావు గౌడ్ , డా. కేసగాని రాజశేఖర్ గౌడ్ , యార్లగడ్డ నరసింహారావు గౌడ్ , నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ , బిచ్చల తిరుమలరావు గౌడ్ , విద్యా సంస్థల అధినేత ఈవి రమేష్ గౌడ్ , గోపా. రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాళ్ళ పెల్లి రామక్రిష్ణ , ముక్క శేఖర్ గౌడ్ , బెల్లంకొండ శరత్ గౌడ్ , దానయ్య గౌడ్ , తలుపులూరి సుజాత గౌడ్ , తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్ , శ్రీనివాస్ గౌడ్ , కుక్కల నాగేశ్వరరావు గౌడ్ , చేబ్రోలు ఇంద్రసేన గౌడ్ , తిరుపతమ్మ గౌడ్ ఝాన్సీ గౌడ్ , కవిత గౌడ్ , కోసూరు శ్రీనివాస్ గౌడ్ , నాగేశ్వరరావు గౌడ్ , తల్లాడ వెంకన్న గౌడ్ , లింగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

# ఖమ్మం కపిల్ చిట్స్ నందు ఘనంగా బ్రోచర్ లాంచింగ్









ఖమ్మం (సూర్య బ్యూరో): ఆదివారం ఖమ్మం కపిల్ చిట్స్ బ్రోచర్ ని గ్రాండ్ గాయత్రి హెూటల్లో ఘనంగా ఓపెన్ చేశారు. మొదటగా టాప్ ఏజెంట్లు తోటి జ్యోతి ప్రజ్వలన చేయించి ఆ తర్వాత 2025 క్యాంపియన్ బ్రోచరను లాంచ్ చేయడం జరిగింది. ఎండి జే రాజ్ కుమార్ మాట్లాడుతూ కపిల్ చిట్ ఫండ్ సంస్థ మొట్టమొదట 1981 కరీంనగర్ లో స్థాపించబడి 45 సంవత్సరాలు కంప్లీట్ చేసుకుంది. జనవరి 2025 నుంచి జూన్ వరకు జరిగే క్యాంపెయిన్ మార్కెటింగ్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీటింగ్ లో లాస్ట్ క్యాంపియన్లు బిజినెస్ బాగా చేసిన వ్యక్తులను సన్మానించడం జరిగింది.రెండు పాత ఖమ్మం జిల్లా ఏజెంట్ మిత్రులతోటి బ్రోచర్ లాంచ్ చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి పెద్ద ఎత్తున కపిల్ చిట్స్ ఏజెంట్స్, మేనేజర్లు హాజరై మీటింగ్ ను సక్సెస్ చేయడం జరిగింది . గత లాస్ట్ క్యాంపియన్ లో నెంబర్ వన్ ఏజెంట్ గా పసుమర్తి శ్రీనివాసరావు, బిజినెస్ చేసినారు. మొదటి స్థానంలో నిలిచిన పసుమర్తి శ్రీనివాసరావు, రెండవ స్థానంలో నిలిచిన పిట్టల నాగే శ్వరావుని గజమాల, శాలువతో ఘనంగా ఎండి జె రాజ్ కుమార్ సత్కరించారు. స్తంభాద్రి బ్రాంచ్ టాప్ ఏజెంట్ గా కోట రంగయ్య ను శాలువా గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ వి మధుకర్, రోటరీ నగర్ బ్రాంచ్ మేనేజర్ ఎన్ సమ్మయ్య, జడ్పీ బ్రాంచ్ మేనేజర్ రాజు, గాంధీచౌక్ బ్రాంచ్ మేనేజర్ సిహెచ్ తిరుపతిరావు, స్తంభాద్రి బ్యాచ్ మేనేజర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి, ఇతర మేనేజర్లు పాల్గొన్నారు. మా సంస్థకు సహకరించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు, ఏజెంట్ మిత్రులకు, అందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

# ఠాగూర్ విద్యా సంస్థలోని దూర విద్యా కేంద్రాన్ని సందర్శించిన స్టేట్ కోఆర్డినేటర్!

వైరాసూర్యమేజర్ న్యూస్::

స్థానిక క్రాంతి జూనియర్ కళాశాలలోని ఇంటర్ దూర విద్యా కేంద్రాన్ని స్టేట్ కోఆర్డినేటర్ ఆర్.జ్యోతి, డిస్టిక్ కో ఆర్డినేటర్ పాపారావు గారు, సందర్శించి విద్యార్థులకు తగిన సూచనలను ఇవ్వడం జరిగింది. చదువు మాని వేసిన వారి కోసం తెలంగాణ ప్రభుత్వం (టీ ఓ ఎస్ ఎస్) ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇది రెగ్యులర్ ఇంటర్ తో సమానం అని, పై చదువులకు వెళ్ళటానికి, ఉద్యోగాలలో ప్రమోషన్లకి, ఉపయోగపడుతుందని అన్నారు. దీనిని తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని ప్రతి ఆదివారం నిర్వహించు తరగతులకు హాజరై తమ యొక్క నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు. ఈ విద్యాసంస్థల్లో చదివిన పూర్వ విద్యార్థులు గత సంవత్సరం 90% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అందుబాటులో ఉన్న" క్రాంతి జూనియర్ కళాశాల" దూర విద్య కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రా ంతి రవికుమార్, చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రా ంతి సంయోగిత, అసిస్టెంట్ కోఆర్డినేటర్ కృష్ణారావు, లింగారావు, మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
సోమవారం 06 జనవరి 2025

# తలసేమియా చిన్నారులకు పది ఐరన్ చిలేషన్ ఇంజక్షన్ మిషన్లు వితరణ



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**
తలసేమియా చిన్నారులకు పది ఐరన్ చిలేషన్ ఇంజక్షన్ మిషన్లను అందిస్తామని ఓలివ్ క్రిప్టో సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత గాదె బారవి తెలిపారు. నగరంలోని రితన్య ఆసుపత్రిలో గల సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ తలసేమియా డేకేర్ సెంటర్‌ను ఆదివారం బారవి సందర్శించారు. చిన్నారులు రక్తం ఎక్కించుకున్న తర్వాత వారి శరీరంలో పెరిగే ఐరన్‌ను తొలగించేందుకు మాత్రల కన్నా ఇంజక్షన్‌లు వినియోగించడం ఉత్తమమని వైద్యులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు దాతలను సంప్రదిస్తున్నారు. పది మిషన్లు తన కంపెనీ ద్వారా అందిస్తామని బారవి ముందుకు వచ్చి సంస్థ బాధ్యులకు హామినిచ్చారు. తలసేమియా డేకేర్ సెంటర్‌లో చిన్నారులను కలిసి వారితో ముచ్చటించిన భారవి వైద్యుల సలహాలు పాటించాలని సూచించారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు ప్రొద్దుటూరి రవిచంద్ర మాట్లాడుతూ, ప్రతి 15 రోజులకు ఒకసారి చిన్నారులు రక్తం ఎక్కించుకోవడం ద్వారా రక్తంలో ఐరన్ శాతం పెరిగిపోతుందని అన్నారు. వైద్యులు సూచనలతో తమ సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు ఐరన్ చిలేషన్ ఇంజక్షన్‌లను ఇస్తున్నామని అన్నారు. ఇంజక్షన్ ద్వారా మందును చిన్నారి శరీరంలోకి సుమారు 8 గంటల పాటు ఎక్కించాల్సి ఉంటుందని, ఒక్కో చిన్నారికి ఒక్కో మిషన్ ఏర్పాటు చేసేందుకు సంస్థ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో మిషన్ విలువ రూ.45 వేలకు పైగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డి.నారాయణమూర్తి, సంస్థ బాధ్యులు పి.పావని, పి.అనిత, పి.ఉదయ్ భాస్కర్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లపురెడ్డి వీరభద్రారెడ్డికి ఘన సన్మానం



**వైరాసూర్యమేజర్ న్యూస్:-**
వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈరోజు పాలేరు శతకమ కావ్య గానం రచయిత నల్లపురెడ్డి వీరభద్ర రెడ్డి ఈరోజు అతనికి ఘన సన్మానం జరిగినది పాలేరు గురించి అభివృద్ధి పాలేరు చెరువు రైతులు దాని గురించి బుక్కులో వివరించడం జరిగినది దాన్ని పురస్కరించుకొని ఈరోజు వైరా ప్రజలు వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం పమ్మితిరుమలరావు అధ్యక్షతన వారు మాట్లాడుతూ పాలేరు కాకుండా మరియు వైరా ఖమ్మం వాటి చరిత్రలు రాయిసుకోవాలని వారు కొని ఆడారు అనంతరం వారికి పూలమాలలతోని చాలు వాళ్ళతో ఘనంగా సన్మానం చేశారు అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాంబాబు మురళి సిమ్ రెడ్డి వెంకట్ శ్రీను నాగేందర్ వెంకటేశ్వర్లు కృష్ణ రాజు వెంకట నవీను తదితరులు పాల్గొన్నారు.

# పెరుమాళ్ళ నాగరత్నమ్మ నేత్రలుదానం



**వైరాసూర్యమేజర్ న్యూస్:**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ నగర్ లో నివాసం ఉంటున్న పెరుమాళ్ళ నాగరత్నమ్మ గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు ఆమె నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ప్రోత్సాహంతో వారు అంగీకరించారు దీంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం నేత్ర నిధి వారు నేత్రాలను సేకరించారు నేత్రదానంకు అంగీకరించిన కుమారుడు పెరుమాళ్ళ సుబ్బారావు ను అభినందించారు నేత్ర నిధికి దానం చేసేందుకు ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను లయన్స్ సభ్యులు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో సెక్రెటరీ అబ్బూరి రమేష్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి రంగా సత్యనారాయణ రంగా సింహాద్రి చెరుకూరు శ్రీనివాసరావు ఆప్తాలమిక్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వ ఫలాలు

### -నేరుగా ఇంటి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మట్ట



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక మున్సిపల్ పరిధిలో ని 3,4,6,10,13,15,20,17 వార్డులో ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయా నంద్ నేరుగా లబ్ధిదారుల ఇంటి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకొని పరామర్శించి, 17 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ ఆధ్వర్యంలో ప్రారంభించిన పథకాలను ,త్వరలో ప్రారంభించనున్న కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను ప్రజలకు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నకేశవరావు, పట్టణ కౌన్సిలర్స్ పద్మ జ్యోతి, దూదిపాల రాంబాబు, కంటే నాగలక్ష్మి, నాగుల్ మీరా, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, గోలి శ్రీనివాస్ రెడ్డి, మొరిశెట్టి సాంబశివరావు,మానుకోట ప్రసాద్, పింగళి సామెలు, విరివాడ భూషణం, సారథి రెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ది దారులు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తుల గడువు మార్చి 31 వరకు పెంపు

### - షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల ఫ్రెష్ నమోదు,రెన్యూవల్ చేసుకొనుటకు గడువును మార్చి నెల 31 వ తేదీ వరకు పొడిగించినట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన ఎస్సి,ఎస్టీ,బీసీ, మైనారిటీ, దివ్యాంగ విద్యార్థినీ విద్యార్థులు ఇ-పాస్ వెబ్సైట్ నందు సకాలంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. అలాగే ఎస్సి విద్యార్థులకు సంబంధించి కేంద్రప్రభుత్వ నూతన మార్గదర్శకాల ప్రకారం ప్రతి విద్యార్థి ఆధార్ సీడింగ్ కలిగిన బ్యాంక్ అకౌంట్ కలిగి వుండాలని, విద్యార్థులు తమ బ్యాంక్ బ్రాంచ్ వారిని సంప్రదించి ఆధార్ సీడింగ్ చేసుకోవాలన్నారు.బ్యాంక్ అకౌంట్ లేని నూతన విద్యార్థులు పోస్టల్ బ్యాంక్ అకౌంట్ పొందాలని,అలాగే ప్రతి కళాశాల ప్రధానాచార్యులు డిజిటల్ కీ కొనుగోలు చేసి ఇ-పాస్ వెబ్సైట్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, విద్యార్థుల ఉపకార వేతనాల దరఖాస్తులు డిజిటల్ సిగ్నేచర్ ద్వారానే జిల్లా అధికారి లాగిన్ కి ఫార్వార్డ్ చేయాలని తెలిపారు.

# హుస్సేన్ బాబు తనయుని వివాహానికి హాజరైన వైరా వాసులు



**వైరాసూర్యమేజర్ న్యూస్:**
ఆంధ్ర ప్రదేశ్ గుంటూరు జిల్లా గుంటూరు మౌలానాఅబ్దుల్ కలాంఆజాద్ షాది ఖానా లో జరిగిన డాక్టర్ హుస్సేన్ బాబుతనయుడు "షేక్. ఆరిఫ్" వివాహానికిహాజరైనవైరావాసులు. వైరా మున్సిపాలిటీకి ఆయుర్వేద డాక్టర్ గా హుస్సేన్ బాబు ఎనలేని సేవలుఅందించినారు. ఖమ్మం జిల్లా వైరా కు చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నాగబత్తిని భాస్కరరావు. బూర్లె రవికుమార్. ఓర్సు శ్రీనివాసరావు. సయ్యద్ అతావుల్లా. మగ్బుల్. శ్రీనివాస్ తదితరులు శుభ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించినారు.



# నూతన డోజర్ ట్రాక్టర్ ను ప్రారంభించిన





# ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక మున్సిపల్ ఆఫీస్ లో ఆదివారం నాడు పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు కొరకు " నూతన డోజర్ ట్రాక్టర్ " ను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు పి పి టి కిట్లను అందించినరు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ కుసంపూడి మహేష్, వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ పట్టణ కౌన్సిలర్స్ పద్మ జ్యోతి, దూదిపాల రాంబాబు, కంటే నాగలక్ష్మి, నాగుల్ మీరా, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, గోలి శ్రీనివాస్ రెడ్డి, మానుకోట

# పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక

**-సత్తుపల్లి పాత సెంటర్ యుపిఎస్ మరియు బండి శోభనాచలం ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

పూర్వపు విద్యార్థుల అపూర్వ సమ్మేళనకు స్థానిక ఉన్నత ప్రభుత్వ పాఠశాల యుపిఎస్ పాత సెంటర్ మరియు సత్తుపల్లి బండి శోభనాచలం ప్రభుత్వ పాఠశాల వేదికగా మారింది ఎంతో అంగరంగ వైభవంగా తెలుగు రెండు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాల నుండి సత్తుపల్లి విద్యా వేదికలో పాల్గొని చిన్ననాటి స్నేహితులను కలుసుకొని ఎంతో ఆనంద ఉత్సవాలతో ఒకరినొకరు అలింగణం చేసుకొని తీపి జ్ఞాపకాలు నెవరు వేసుకొని వారు చదువుకున్న పాఠశాల యొక్క స్మృతులను గుర్తు చేసుకుని ఉపాధ్యాయులు గురువులను అందర్నీ గుర్తుచేసుకొని పాఠశాల ఫౌండర్కు బండి శోభనాచలం కు పూలదండతో ఆయనకు ఘనంగా నివాళులర్పిం చడం జరిగింది అదేవిధంగా సత్తుపల్లి జాతీయస్థాయి కళాకారుడు డాక్టర్ బొమ్మ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయస్థాయి కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు కూచిపూడి నృత్య కార్యక్రమాలు ఎంతో అలరింప చేశాయి. పూర్వ విద్యార్థుల కలం ఐక నిర్వాహకులు ఎండి అయుబ్ ఖాన్ అధ్యక్షతన జరిగిన కార్య క్రమంలో సినీ నటుడు మరియు బుల్లితెర నటుడు చక్రి పాల్గొన్నారు. తాను కూడా ఈ స్కూల్లో చదివానని ఎంతో అనుభూతులు ఇక్కడ చదివిన సమయం ఎంతో నన్ను ఆనందం చేసిందని ఇలాంటి సమయం నాకు ఎంతో ఆప్యాయతలు అనురాగాన్ని ఇచ్చి స్నేహితుల మధ్య ఇలాంటి కార్యక్రమం మర్చిపోలేని బంధాలుగా ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ప్రముఖులు చింతలపాటి శ్రీనివాసరావు వీరపనేని బాబి గంగిశెట్టి జగదీష్ మాట్లాడుతూ నిరుపేదలకు ఉన్న పూర్వ విద్యార్థులు



ఎవరికైనా ఆపద వస్తే వారికి సహాయార్థంగా నేను ఉంటానని తెలియజేయడం జరిగింది అదేవిధంగా పూర్వ విద్యార్థులు అందరూ ఒక నిరుపేద లో ఉన్న ఆపదలో ఉన్న వారికి ఒక నిధిని ఏర్పాటు చేసి వారికి అందజేసేందుకు ఒక ప్రణాళికను చేస్తున్నట్లు తెలి పారు ముందు ముందు అనేక కార్యక్రమాలు చేయుటకు ఒక రూపకల్ప చేస్తామని భరోసా ఇచ్చారు.చదువుకున్న 91 బ్యాచ్ చిన్నతనంలో ఆడి పాడిన క్షణాలను గుర్తుకు తెచ్చుకుని రోజంతా ఆనందంగా గడిపారు. ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పదవ తరగతి 1990-91 పూర్వపు విద్యార్థులు అందరూ ఒకచోట కలుసుకొని ఆనందంగా గడిపారు. విద్యను నేర్పించిన గురువులను తొలుత ఘనంగా సన్మానించారు. అనంతరం అందరూ కలిసి అలనాటి జ్ఞాపకా లను గుర్తుకు తెచ్చుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించు కున్నారు. 30ఏళ్ల తర్వాత కలిసిన వారందరూ వయసు హోదాను మరచి రారా పోరా అంటూ పగలంతా ఆహ్లాదకర వాతావరణంలో ఆనందంగా గడిపారు. అనంతరం భవిష్యత్తు కార్యాచరణను అందరూ కలిసి నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కమిటీ నిర్వాహకులు కాలినేని కాంతారావు మోమిన్ పాషా ఆర్వీఆర్ డాక్టర్ బొమ్మ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పుష్పరాజు యాసిర్ గంగాధర్ రామిశెట్టి శేఖర్ బత్రా శ్రీనివాసరావు విశ్వేశ్వరరావు మల్లికార్జున్ రాధాకృష్ణ అరుణ్ సీతారాంబాబు విజయ్ సారధి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన డిఎస్పి చంద్రభాను నాయక్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

సేవాలాల్ మహారాజ్ పేరుతో క్రికెట్ టోర్నమెంట్ ను సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించారు . ఈ సేవా లాల్ మహారాజ్ క్రికెట్ టోర్న మెంట్ ప్రారంభోత్సవానికి ఇల్లందు డిఎస్పి చంద్రభాను నాయక్ విచ్చేసి టోర్నమెంట్ నిర్వాహకులు బాలాజీ , కార్యదర్శి రవి నాయక్ , తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ , డాక్టర్ భవసింగ్ లతో కలిసి సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలవ గాలలు వేసి ప్రారంభించారు . అంతకుముందు జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ర్యాలీగా బంజారా సంస్కృతి సాంప్రదాయాలు , ఆచార వ్యవహారాలతో ప్రదర్శనగా బయలుదేరి సర్దార్ పటేల్ స్టేడియం కు చేరుకోవడం జరిగింది . స్టేడియం ముందు బంజారా ఆటపాటలతో ధూంధాం నిర్వహించారు . ఈ క్రికెట్ పోటీలకు మొదటి బహుమతి డాక్టర్ విజయ చౌహన్ , డాక్టర్ సుష్మ లత 50వేల రూపాయలు , రెండో బహుమతి డాక్టర్ వెంకన్న 30



వేల రూపాయలను , మూడవ బహుమతి పదివేల రూపాయలను గాంధీ నాయక్ ఆర్ ఎస్ ఐ ప్రకటించారు . ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ పేరుతో వరుసగా రెండవ సంవత్సరం ట్రోఫీని నిర్వహిస్తూ బంజారా యువకు లను ప్రోత్సహిస్తున్న అసోసియేషన్ అధ్యక్ష , కార్యదర్శులను అభినందించారు . భవిష్యత్తు కాలంలో కూడా ఇదే విధమైన స్ఫూర్తిని ప్రదర్శిస్తూ ఉండాలని కొని యాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరికుమార్ , డాక్టర్ దేవేందర్ , దేవేందర్ శ్యాం కుమార్ , డాక్టర్ ప్రేమ్ కుమార్ , డాక్టర్ వెంకటేశ్వర్లు , డాక్టర్ లక్ష్మణ్ సింగ్ , డాక్టర్ రవికుమార్ , డాక్టర్ విశ్వనాథ్ , డాక్టర్ అరుణ్ , డాక్టర్ రంగారావు , డాక్టర్ రవీందర్ , డాక్టర్ చందు , డాక్టర్ కృష్ణ , డాక్టర్ మోహన్ , డాక్టర్ చంద్రబోస్ , గణేష్ నాయక్ పాల్గొన్నారు .

# వైరాలో" నాయుడు సత్యనారాయణకు" ఘనసన్మానం



**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ అన్నారు. వైరా నియోజకవర్గ కేంద్రంలో వైరా మిత్రమండలి ఆధ్వర్యంలో రాష్ట్ర హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణకు ఆత్మీయ అభినందన సభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అభినందన సన్మాన కార్యక్రమం సందర్భంగా వైరా పట్టణంలో అయ్యప్ప స్వామి టెంపుల్ నుంచి రింగ్ రోడ్డు వరకు వైరా మిత్రమండలి ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సారధ్యంలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు భట్టి విక్రమార్క సహకారంతో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ పదవి ఇవ్వడం ఆనందంగా ఉందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు నిస్తోందని అన్నారు వైరా మిత్ర మండలి ఆధ్వర్యంలో రాజకీయాలకతీతంగా తనను సన్మానించటం గర్వంగా ఉందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల కు సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు వైరా నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆర్యవైశ్య ప్రముఖులు వనమా విశ్వేశ్వరరావు మున్సిపల్ చైర్మన్ జయపాల్ రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్ర రాజశేఖర్ శీలం వెంకట నర్సిరెడ్డి కొప్పురావూరి వెంకటకృష్ణ నాయుడు వరుణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి డానియల్ సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొంతు రాంబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు వనమాచిన్ని మిట్టపల్లి కిరణ్ కొప్పురావురి శబరినాథ్ పాల్గొన్నారు.

# ఉమ్రా యాత్రికుడు వలీజాన్‌కు ఘనసన్మానం



**వైరాసూర్యమేజర్ న్యూస్:ు-**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డుకు చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ షేక్ వలీజాన్ కు వైరా పెన్షనర్స్ భవనంలో ఉమ్రాయాత్రకు వెళుతున్న సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు శాలువతో సత్కరించి ఘనముగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో వైరా మండల శాఖ అధ్యక్షులు పైడి పల్లి సత్యనారాయణ. పి శరత్ బాబు టీవీ కృష్ణయ్య సూరి. పెంటయ్య. జి సుబ్బయ్య. కట్టా నరసింహారావు. వెంకటేశ్వరరావు. చల్లా కృష్ణారావు. పురుషోత్తమరావు నాగేశ్వరరావు షణ్ముఖ చారి సాయిబాబా పాల్గొన్నారు.

# చెస్ పోటీలలో ప్రధమ బహుమతి సాధించిన వివి విద్యాలయ విద్యార్థి

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



వీ కింగ్స్ చెస్ అకాడమీ వారు నిర్వహించిన తాళ్లూరి సుధా సౌందర్యం మెమోరియల్ ట్రస్ట్ చెస్ టోర్నమెంట్ సత్తుపల్లి జోనల్ స్థాయి చదరంగం పోటీలను సాయి స్ఫూర్తి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కాలేజ్ నందు నిర్వహించడం జరిగింది ఈ పోటీలలో భాగంగ 11 సంవత్సరాల బాలురు విభాగంలో వివి విద్యాలయానికి చెందిన గుంటుకు వనజిత్ తండ్రి గుంటుకు గణేష్ జోనల్ స్థాయి ప్రథమ బహుమతిని గెలుచుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో వీకింగ్స్ అకాడమీ డైరెక్టర్ కిరణ్ కుమార్ మరియు కాలేజ్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. మొదటి బహుమతి సాధించడం పట్ల విద్యార్థి తల్లిదండ్రులు మరియు పాఠశాల కరస్పాండెంట్ ఒగ్గు భగవాన్ రెడ్డి ప్రిన్సిపల్ గోరంట్ల వంశీకృష్ణ ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# అహింస ధర్మ ప్రచార అవగాహన ర్యాలీ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం పట్టణంలో ఆదివారం పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ స్టేడియం నుండి ముస్తాఫ్ నగర్ గోదాదేవి పిరమిడ్ వరకు అహింస ధర్మ ప్రచార అవగాహన ర్యాలీ జరిగింది . తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసిన ఆనంద్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగు రాష్ట్రాల నుండి మరి నేషనల్ అధ్యక్షులు కట్ట రెడ్డి పాల్గొన్నారు . తెలుగు రాష్ట్రాల నుంచి పిరమిడ్ పార్టీ మాస్టర్లు రావడం జరిగింది . ఈ కార్యక్రమం చాలా అద్భుతంగా జరిగింది . ఈ కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ చింత అనిల్ కుమార్ , ఆంధ్రప్రదేశ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ , ఉత్తర తెలంగాణ ఇన్చార్జ్ అంజయ్య , మహిళా విభాగం ఉత్తర తెలంగాణ రజిత వాణి , పి ఎస్ ఎస్ ఎం ఖమ్మం అధ్యక్షురాలు , కాటేపల్లి శైలజ , నల్గొండ జిల్లా నుండి కర్నాటి రాంబాబు , అరవింద్ రెడ్డి , శ్రీనివాస్ , విజయ్ , పలువురు సభ్యులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజల్లో ఆత్మజ్ఞానాన్ని అహింసా సిద్ధాంతాన్ని శాఖాహారాన్ని అవగాహన చేయడం . ఆత్మజ్ఞానం పరిపాలకులు అయిన నాడే ప్రజలకు సుపరిపాలన అందించడం జరుగుతుందని అనే ఉద్దేశంతో అవగాహన చేయడం కోసం ఈ కార్యక్రమం జరిగిందని పేర్కొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని వెంటనే రెగ్యులర్ చేయాలి..

**-సమగ్ర శిక్షణ ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.. లాకవత్ రాములు**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జనవరి4)మండల కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమావేశంలో ఆదివారం జిల్లా నాయకులు మాట్లాడుతూ..గత సంవత్సరం హనుమ కొండలో మేము చేపట్టిన నిరసన దీక్షకు పీసీసీ అధ్యక్షుని హెూదాలో మీరు హాజరై మాకు మద్దతు తెలిపారు.సుమారు 19వేల సమగ్ర శిక్ష కుటుంబాలు మీ నాయకత్వాన్ని బలపరుస్తూ ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని మనసా, వాచా, కర్మణా నమ్మి బలంగా పని చేశాయి. ప్రజల ఆశీర్వాదంతో,సమగ్ర కుటుంబాల సహకారంతో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందని మేమంతా సంతోషపడ్డాము. మా వెట్టి చాకిరీ ,బానిస బతుకులకు విముక్తి లభించనుందని సంబర పడ్డాము. విధిలేని పరిస్థితుల్లో సమ్మెకు దిగామే తప్ప మన పిల్లలకు అన్యాయం చేద్దామని గాని, ఇష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వాన్ని బద్నాం చేద్దామని కాదు, 27 రోజులుగా సమ్మె లో ఉన్నా ప్రభుత్వం నుంచి విస్పష్ట హామీ రాకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది.మీ ద్వారా మా కడుపులు నింపే నిర్ణయం కోసం19 వేల కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి.మేమంతా రోస్టర్,రూల్ అఫ్ రిజర్వేషన్,మెరిట్ ఆధారంగా నియామకమైన సమగ్ర శిక్ష ఉద్యోగులము.సర్వోన్నత న్యాయస్థానం.సమాన పనికి సమాన వేతనం తీర్పును బలపరుస్తూ,మీరు మాకు గతంలో ఇచ్చిన హామీని నిజం చేస్తూ అందరికీ వేతన స్కేళ్లను నిర్ణయించి,మా సర్వీసును క్రమబద్ధీకరిస్తారని ఈ మేరకు క్యాబినెట్లో నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నాము.

## తండ్రికి తలకొరివి పెట్టి రుణం తీర్చుకున్న కూతురు

**రఘునాధపాలెం సూర్య మేజర్ న్యూస్**



జనవరి 5 రఘునాథపాలెం మండలం కోయ చలక గ్రామంలో మృతి చెందిన తండ్రికి పెద్ద కుమార్తె సిరి చందన తోడుగా నిలిచి తండ్రికి తగ్గ కుమార్తె అని నిరూపించి తండ్రికి తలకొరివి పెట్టి తండ్రి రుణం తీర్చుకుంది. పూర్తి వివరాలకు వెళితే రఘునాధపాలెం మండలం కోయచలక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ పెనుగొండ విజయ్ వయసు 43 అనారోగ్య కారణాలతో ఈరోజు తుది శ్వాస విడిచారు. అంతిమ సంస్కారం పెద్ద కుమార్తె నిర్వహించారు ఈ కార్యక్రమంలో మృతి చెందిన విజయ్ స్నేహితుడు చిమ్మపుడి గ్రామానికి చెందిన నిరంజన్ తన స్నేహితుడు అంతిమ సంస్కారానికి 25 వేల రూపాయలు ఇచ్చి స్నేహానికి మరో పేరు స్నేహమంటే ఇది అని నిరూపించారు. ఈ కార్యక్రమంలో చిన్న కుమార్తె శరణ్య, మృతుల భార్య కవిత కుటుంబ సభ్యుల మధ్య పెనుగొండ విజయ్ అంతిమ సంస్కారం పెద్ద కుమార్తె నిర్వహించారు మానవత్వానికి మరో పేరు కుమార్తె నిరూపించారని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు బంధువుల మధ్య అంతిమయాత్ర సంస్కారం ముగిసింది.

## చట్టం మీకు చుట్టం కాదు

**-మహిళా ఎస్సై డి హరిత**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జనవరి 5**

పేకాట కోడిపందాల స్థావరాలపై 24 గంటలు డ్రోన్ కెమెరాతో పర్యవేక్షణ .కల్లూరు పరిసర ప్రాంత ప్రజలకు పోలీసు వారి ముందస్తు హెచ్చరిక ఏమనగా, అసంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని కల్లూరు లిఎస్సై హరిత హెచ్చరిం చడం జరిగింది. పేకాట కోడి పందాలకు ఎటువంటి పర్మిషన్ లేదు ఇంకా ఎలాంటి చట్టవెతిరేక కార్యక్రమాలు నిర్వహించిన చట్టపరమైన చర్య తీసుకోవడం జరుగుతుంది కావున ప్రజలు పోలీస్ శాఖ కి అన్ని విధాలుగా సహకరించాలని విజ్ఞప్తి ఇలాంటి కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తే పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడును మరియు డ్రోన్ కెమెరాతో 24 గంటలు పర్యవేక్షించటం జరుగుతుందని మహిళా ఎస్సై డి హరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కోయిల రాముల కుటుంబానికి ఆర్థిక సహాయం



**సింగరేణి సూర్యా మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జనవరి4) మండల పరిధిలోని ఇటీవల మరణించిన సిఐటియు సీనియర్ నాయకులు కోయిల రాములు కుటుంబానికి సిపిఎం మాదారం శాఖ,మండల కమిటీ ఆధ్వర్యంలో బియ్యం మరియు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారి కుమారుడు కోయిల మధుకు అందించడం జరిగింది అందించిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర సీనియర్ నాయకుల తుమ్మోజు రామ్మూర్తి ,మండల కమిటీ సభ్యులు గుర్రం వెంకటేశ్వర్లు,పొట్లకాయల రమేష్,బాగం వెంకట అప్పారావు,కావేటి రాములు,గుంపెనపల్లి నరసింహారావు, పాపినేని నాగేశ్వరరావు, కంచం కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆటో యూనియన్ నాయకులు ఆర్థిక సహాయం..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి కారేపల్లి జనవరి 4) మండల కేంద్రంలోని తెలంగాణ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రతిరోజు కారేపల్లి నుంచి ఖమ్మం వెళ్లే ఆటోల యూనియన్ ఆదివారం తోటి స్నేహితుడు ఆటో యూనియన్ నాయకుడు చింతల శీను చింతల వజ్రమ్మ ఆరోగ్యం బాగా లేనందున వారికి ఆరోగ్యం మెరుగుపడాలని ఆటో యూనియన్ సమక్షంలో 6100 రూపాయలను ఆర్థిక సాయం చేయడం జరిగింది. వీటితోపాటు 25 కేజీల బియ్యం సహాయం చేయడం జరిగిందని తెలంగాణ ఆటో వర్కర్స్ యూనియన్ కమిటీ తెలియజేసింది.

## వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న రౌడీ షీటర్ పేరల్లి ప్రవీణ్ అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

**-: ఇన్స్పెక్టర్ బాలకృష్ణ**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న రౌడీ షీటర్ పేరల్లి ప్రవీణ్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించనట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. 2024 డిసెంబర్ 14 న నగరంలోని ఇందిరానగర్ ప్రాంతంలో రోడ్డు ను అక్రమంగా అక్రమించి వేసిన రేకుల షెడ్ ను విధినిర్వహణలో భాగంగా JCB తో తొలగించి వెళ్తున్న మున్సిపల్ సిబ్బంది పై ఎన్టీఆర్ సర్కిల్ వద్ద అడ్డుకొని దౌర్జన్యంగా దాడులు చేసి ఐరాన్ రాడ్ తో JCB అద్దాలను పేరల్లి ప్రవీణ్ అతని సోదరుడు రవికుమార్ ధ్వంసం చేసిన ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. అప్పటి నుండి పరారీలో వున్న నిందితుడు భూకబ్జాలు చేస్తూ...బెదిరింపులు పాల్పడుతూ... డబ్బులు డిమాండ్ వంటి వరుస నేరాలు చేస్తున్న నేపథ్యంలో సెక్షన్ 111 BNS చట్టం కింద కేసు నమోదు చేసి శనివారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని అన్నారు. గతంలో ఓ హత్య కేసుతో పాటు దోపిడీ, దౌర్జన్యలు, హత్యాయత్నం వంటి మూడు కేసుల్లో నేరాలు రుజువు కావడంతో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తూ.... సత్ప్రవర్తనతో జైలు నుండి విడుదలై తిరిగి నేర ప్రవృత్తి కొనసాగిస్తున్నాడని తెలిపారు. గతంలో ఇతనిపై ఖమ్మం , నల్గొండ జిల్లాలో నమోదు అయిన సుమారు 30 కేసుల్లో 21 కేసుల్లో అరెస్ట్ అయి జైలుకు వెళ్లి బెయిల్ పై తిరుగుతున్న పేరెల్లి ప్రవీణ్ కుమార్ ఏదైనా భూ వివాదం వుంటే తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమంగా అక్రమించడం, బాధితులపై దౌర్జన్యం చేయడం, అడ్డుకున్న వారిని చంపుతానని బెదిరించడం నైజంగా మారిందని తెలిపారు. ఎవరైనా సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వరుస నేరాలకు పాల్పడినట్లయితే వారిపైన ఆర్గనైజ్డ్ క్రైమ్ క్రింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుంది.

## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన నూతన కమిటీ ఎన్నిక....

**-దేవస్థాన కమిటీ చైర్మన్ గా ధరావత్ కళ్యాణ్.... ఎన్నిక**

**-ఆలయ నూతన కమిటీకి అభినందనలు తెలిపిన గ్రామస్తులు..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణి(కారేపల్లి జనవరి4) మండల పరిధిలో గల సామ్య తండా గ్రామంలో స్వయంభువుగా వెలిసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి 21 మెట్ల గుడి దేవస్థానంనకు ఆదివారం గ్రామస్తుల ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు. ఆలయ అభివృద్ధిని కాంక్షిస్తూ గ్రామస్తులు 21 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కమిటీలో ఆలయ చైర్మన్ గా దారావత్ కళ్యాణ్,గౌరవ అధ్యక్షులుగా భూక్య సక్రియ,ఉపాధ్యక్షులుగా లావుడియా నాగేష్,గుగులోత్ రాంబాబు (టీచర్)లను ఎన్నుకోగా కమిటీ సభ్యులుగా గుగులోతు రాజేష్,కిరణ్,మోతిలాల్ గాంధీ,సంతోష్, గాంధీ,రమేష్,వాంకుడోత్ బన్సీలాల్,రాంబాబు,మహేష్, సకృ, అశోక్,లకావత్ బన్సీలాల్,నునావత్ నాగేష్, అజ్మీర రవి,ఇస్లావత్ హీరలాల్,భూక్యా శ్రీను లను ఏనుకున్నారు.ఎన్నికైన కమిటీ సభ్యులు గుడి అభివృద్ధిలో తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని,ఆలయ అభివృద్ధిని మరింత బలోపేతం చేసి ఆలయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఆలయాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎలాంటి అవకతవకలకు దోహదపడకుండా గ్రామస్తుల సహకారంతో ఆలయ అభివృద్ధికి మీ వంతు కృషి అవసరమని తెలుపుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తపాల శాఖలో ఉన్న స్కీమును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## ఉమ్మడి ఖమ్మం జిల్లా పోస్టల్ సూపరింటెంట్ వీరభద్రస్వామి




కామేపల్లిసూర్య మేజర్ న్యూస్

తపాల శాఖలో ఉన్న స్కీములను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా పోస్టల్ సూపరింటెంట్ వి వీరభద్రస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం కొమ్మినేపల్లి గ్రామంలో నిర్వహించిన తపాల శాఖ స్కీముల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఘన చరిత్ర కలిగిన భారత తపాల శాఖ లో 1, 64, 972 శాఖలు పనిచేస్తున్నాయని వెల్లడించారు. ప్రపంచంలో అతిపెద్ద వ్యవస్థ అయినా తపాల శాఖలో మారుతున్న కాలానికి అనుగుణంగా అద్భుతమైన పథకాల ను ప్రవేశపెట్టి అందరి మన్నలను పొందుతూ సేవలను అందిస్తుందని ఆయన తెలిపారు. పోస్ట్ ఆఫీస్ సేవింగ్ అకౌంట్, రికరింగ్ డిపాజిట్, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, సుకన్య సమృద్ధి అకౌంట్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ సేవింగ్, స్కీమ్ కిసాన్ వికాస పత్ర, సీనియర్ సిటిజన్ స్కీమ్, టైం డిపాజిట్,గ్రామీణ తపాల జీవితభీమా, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ వాహన భీమ లాంటి పలు రకాల స్కీములు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని వాటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంతకుముందు స్థానిక పోస్ట్ ఆఫీస్ లో సూపరింటెంట్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ పోస్టల్ గోపీనాథ్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, పోస్ట్ మాస్టర్ పమ్మి వెంకటేశ్వర్లు, ఎస్ ఓ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల విద్య పట్ల ప్రభుత్వం వివక్షత విడనాడాలి

-కస్తూర్బా పాఠశాలల్లో నాణ్యత లోపిస్తున్న విద్యావ్యవస్థ
-ప్రక్షాళన చేయాల్సిన ప్రభుత్వం మౌనం వీడాలి
-పేద విద్యార్థులను విద్యకు దూరం చేసేందుకే
-ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం లేదు
-ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి డిమాండ్




ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

కేజీ బీవీ పాఠశాలలో విద్యను బోధించే ఎస్ఎస్ఏ ఉద్యోగులు తమ డిమాండ్లను పరిష్కరించాలని చేస్తున్న సమ్మెతో కస్తూర్బా పాఠశాలలో విద్య కుంటు పడిందని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటి కాల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక ఖమ్మం గిరిప్రసాద్ భవన్ లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కస్తూరిబా(కేజీబీవీ) పాఠశాల గత 22 రోజుల నుంచి సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు రాష్ట్రవ్యాప్తంగా 395 కస్తూరిబా పాఠశాలలో చద వుతున్న విద్యార్థులకు పాటలు బోధన ఎక్కడ? అని ఆయన ప్రశ్నించారు. కస్తూరిబా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు డ్రాప్ అవుట్ అయినా విద్యార్థుల కోసం కస్తూరిబా పాఠశాలలను తీసుకొచ్చారని అన్నారు కస్తూర్బాపాఠశాలలలో చదువుతున్న విద్యార్థులు పేద మధ్య తరగతి దళిత గిరిజన ఆదివాసి వెనుకబడిన తరగతుల విద్యార్థులే ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రలు మానుకోవాలని రామకృష్ణ హెచ్చరించారు... వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఇంకా సిలబస్ కాకపోవడంతో పాఠాలు బోధించే ఉపాధ్యాయుల సమ్మె చేయడంతో విద్యార్థినిలు ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు నాణ్యమైన పౌష్టికాహారం ఇవ్వడం లేదు విద్యార్థినీయులను అనారోగ్యం బారిన పడుతున్న కనీసం ప్రభుత్వానికి చలనం కూడా లేదని అన్నారు విద్యా ర్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాల్సిన ప్రభుత్వమే పేద విద్యార్థుల పట్ల కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం దుర్మార్గవ న్నారు. ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివించే స్తోమత లేక తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తే సరైన విద్యని కూడా అందించలేని స్థితిలో ప్రభుత్వం ఉందా అని ఆయన ప్రశ్నించారు కస్తూరి బా పాఠ శాలలో తాత్కాలిక పద్ధతిలో ప్రభుత్వం ఉపాధ్యాయులను పంపి పాఠాలు చెప్పిస్తున్నారు కాని విద్యార్థులకు పూర్తిస్థాయిలో విద్యను అం దించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా 395 కస్తూరిబా పాఠశాలలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న ఉద్యోగులతో ప్రభుత్వం చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని అఖి ల భారత విద్యార్థి సమాఖ్య ఖమ్మం జిల్లా సమితి డిమాండ్ చేస్తుంది లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు శివ నాయక్, వంశీ జిల్లా కార్యవర్గ సభ్యులు హరికృష్ణ రవి గణేష్ సాయి నాగరాజు గోపి తదితరులు పాల్గొన్నారు...

# రేపు మండలంలో డిప్యూటీ సీఎం పర్యటన



ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:-

మండలంలోని పలు గ్రామాల్లో డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్, ఇంధన వనరుల శాఖా మాత్యులు మల్లు భట్టి విక్రమార్క గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు బుధవారం శంకుస్థాపనలు చేయనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా ఉదయం పదకొండు గంటలకు మీనవోలు గ్రామానికి చేరుకొని యన్ ఆర్ ఈ జీ యస్ నిధులు ఇరవై ఒక్క లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే ఆరు సీసీ రోడ్లకు శంకుస్థాపన, అనంతరం ఎర్రుపాలెం ఎస్సీ కాలనీలో నలభై ఒక లక్ష ఎనభై వేల రూపాయల వ్యయంతో పదకొండు సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ఎర్రుపాలెం పట్టణ పరిధిలో పద్దెనిమిది కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఆర్ అండ్ బి డివైడర్ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన, పెగళ్ల పాడులో యన్ ఆర్ ఈ జీ యస్ నిధులు ఎనిమిది లక్షల ఎనభై వేల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఐదు సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు, తెల్లపాలెం లో తొమ్మిది లక్షల ఎనభై వేల రూపాయల వ్యయంతో నిర్మించనున్న రెండు సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు, కండ్రిక లో ఏడు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేయనున్నట్లు సుధాకర్ రెడ్డి తెలిపారు. డిప్యూటీ సీఎం పర్యటనకు మండల కాంగ్రెస్ శ్రేణులు,అభిమానులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## తనికెళ్ల పాఠశాలలో యోగ పోటీలు...



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..

తెలంగాణ యోగ ప్రచార సమితి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో తనికెళ్ల జెడ్పీహెచ్ చ్ఎస్ పాఠశాలలో రెండు జిల్లాల స్థాయి యోగ పోటీలను ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి అబ్రహం హాజరై ప్రారంభించారు.రెండు జిల్లాల నుంచి 8 నుంచి 61 సంవత్సరాల పైబడినటువంటి అభ్యాసకులందరూ యోగ పోటీలోఎంతో ఉత్సాహంగా పాల్గొని వారి ప్రతిభను ప్రదర్శించారు. పోటీలో విజయం సాధించిన వారికి బహుమతులు ప్రధానం చేసి వారికి జ్ఞాపికనుఅందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు లేడిపోయిన గోపాలరావు నిర్వాహకురాలు ఝాన్సీ లక్ష్మి తనికెళ్ల పిడి శ్రీనివాస్ యోగ ప్రజా సమితి తెలంగాణ శాఖ వారు ప్రసాద్ యష్పాల్ పాపి రెడ్డి గారు యోగా గురువులు గోమలాపురం సత్యనారాయణ కోదండరాం సరిత పద్మ శిరీష డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ పర్సన్ పోలిశెట్టి పద్మావతి, చలమల హైమావతి లక్ష్మీకాంతమ్మ పర్వతారోహకులు మోతి కుమార్ పాల్గొన్నారు.

## యువజనోత్సవాలలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల యువత విజయ పరంపర తో నూతనోత్సాహం




ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా స్థాయి ఎన్ ఎస్ ఎస్ యువజనోత్సవాలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల వేదికగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సాహిత్య విభాగాలలో పోటీలను నిర్వహించగా ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న సుజాత, స్వప్న , నందిని, లలిత , స్వాతి, శ్రీదేవి గ్రూప్ డాన్స్ లో ప్రథమ బహుమతి సాధించి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప రెడ్డి ప్రశంసలను అందుకున్నారు. పోస్టర్ పెయింటింగ్ విభాగంలో ఎంపీసీ ఫస్టియర్ చదువుతున్న ఎం.డి అయేషా తృతీయ బహుమతి సాధించిందని ప్రిన్సిపాల్ డా. జి. పద్మావతి తెలియచేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ రామారావు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు శ్యామలాదేవి, రామ కుమారస్వామి కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సన్మానించిన మేకల తండా కాంగ్రెస్ నాయకులు..



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

యువజన కాంగ్రెస్ పార్టీ అంతర్గత ఎన్నికలలో గెలుపొందిన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుదూదిమెట్ల వెంకటేష్ ను మేకల తండా కాంగ్రెస్ కార్యకర్తలు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకువెళ్లాలని అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలాజీ శ్రీకాంత్ రాజ్‌కుమార్ సుమన్ రాందాస్ అనిల్ గణేష్ వీరు అభి గణేష్ భద్రు సందీప్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రొ: జయశంకర్ గ్రౌండ్‌లో జరుగుతున్న పనులను పరిశీలించిన ఎండి రజాక్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఏరియాలో రుద్రంపూర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ లో జరుగుతున్న పనులను వర్కర్స్ స్పోర్ట్స్ మెన్ అభ్యర్థన మేరకు ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ ఏర్పాటు చేస్తున్నా గ్రాస్ ఫుల్ ఫీల్ కాకపోవడం వల్ల స్పోర్ట్స్ మెన్ లకు ఇబ్బంది అవుతున్నదని, గ్రాస్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోష కరమైనదిగా భావిస్తూ, 11 ఏరియాలలో ఎక్కడ లేని విధంగా కొత్తగూడెం ఏరియా లో ఫ్లడ్ లైట్స్, గ్రాస్ ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. గ్రౌండ్ లో జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయకపోవడం వల్ల వాకర్స్ కు ఇబ్బంది అవుతున్నదని, గతంలో రిప్రజెంటేషన్ చేసిన విధంగా ఏదైతే క్రికెట్, గ్రాస్ గ్రౌండ్ ఏర్పాటు చేస్తున్నారో అదేవిధంగా అథ్లెటిక్స్ కోసం రన్నింగ్ ట్రాక్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పుడు జరుగుతున్న గ్రాస్ పనులతో పాటు వాకింగ్ రన్నింగ్ ట్రాక్లు కూడా ఏర్పాటు చేయాలని గ్రౌండ్లో స్టేజ్ ఒకటి ఏర్పాటు చేయాలని, అలాగే ఎస్ అండ్ పి.సి, నుండి సెక్యూరిటీ గార్డ్ ను ఏర్పాటు చేయాలని రజాక్ ను కోరారు. ఈ విషయాలపై కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ను కలిసి సదుపాయాలను కల్పించాలని తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఉద్యోగులు, వాకర్స్, అథ్లెటిక్స్, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయం



### కౌన్సిలర్ మునిగడప పద్మ

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం, పాల్వంచ జంట పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామాలను కలుపుతూ రాష్ట్ర ప్రభుతం కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా క్రాకర్స్ తో కేక్ కట్ చేసి ఘన స్వాగతం పలికారు. పదో వార్డు కౌన్సిలర్ మునిగడప పద్మ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నెహ్రూ బస్తి ప్రజలు కార్పోరేషన్ ఏర్పాటు లో కీలక భూమిక పోషించి, అహర్నిశలు కృషిచేసిన కృషివలుడు కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కి, ఆయన అడుగుజాడల్లో పనిచేస్తున్న భద్రాద్రి జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. కార్పొరేషన్ ఏర్పాటుకు మంత్రివర్గ తీర్మానం చేసి ప్రకటన చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు , భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ లకు 10 వ వార్డు రామవరం ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలోన్యాయవాది మునగడప వెంకటేశ్వర్లు ,వార్డు పెద్దలు గాయత్రి వేణుగోపాల్, మాణిక్యమని ,బత్తుల పద్మ, సుమిత్ర దేవి ,మాంకాలమ్మ, మనీ ,రాజమల్లన్న ,దయాకర్ అన్న ,ఓం నారాయణ, కుమార్ ,విజయ్ ,రవి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి చిత్రపటానికి పాత్రికేయుల నివాళి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని మాచిన పేట గ్రామంలో గిరిబాబు తల్లి లకావత్ లక్ష్మి దశదిన కార్యక్రమంలో జూలూరుపాడు మండల పాత్రికేయులు పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళు లర్పించారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు ను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు ఉసికల నరసింహారావు, సీనియర్ పాత్రికేయులు మోదుగు ప్రభాకర్, కొలిపాక చంద్రశేఖర్,షేక్ సిద్ధిఖ్, మోదుగు ఆదాం, తంబర్ల పుల్లారావు, షేక్ బుడెన్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# లకావత్ లక్ష్మి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యేల నివాళి

### బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి గిరిబాబు కుటుంబానికి పరామర్శ





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు మాతృమూర్తి లక్ష్మి గత కొన్నిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. లక్ష్మి కుటుంబ సభ్యులు ఆదివారం ఆమె దశదిన కార్యక్రమాన్ని మాచినపేట గ్రామంలో నిర్వహించారు. దశదిన కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధుసూదన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్, మధిర మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, ఇన్కమ్ టాక్స్ అధికారి జీవన్ లాల్, సీనియర్ పార్టీ నాయకులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, బాణోత్ విజయ బాయి, భూక్యా వీరభద్రం, నాగ సీతారాములు, బాణోత్ బాలాజీ నాయక్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, శెట్టిపల్లి వెంకటేశ్వర్లు, సూరంపల్లి రామారావు, తాళ్లూరి జీవన్ కుమార్, యల్లంకి సత్యనారాయణ, పోలుదాసు కృష్ణమూర్తి, లేళ్ల వెంకటరెడ్డి, రోకటి సురేష్, రామిశెట్టి రాంబాబు, జూలూరుపాడు మాజీ జడ్పీటిసి భూక్యా కళావతి, సేవా కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చావా వెంకట రామారావు, సొసైటీ చైర్మన్ చీమలపాటి బిక్షం, సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, లకావత్ హేమ్లు, భూక్యా జవహర్ లాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగిలాల్, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్వినేని పుల్లారావు, యల్లంకి చిన్న నాగేశ్వరరావు, వేల్పుల నరసింహారావు, జూలూరుపాడు మండలం యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జిడుగు రాఘవ, తాలూరి నవీన్, మద్దిన్ని చౌదరి, మద్దిశెట్టి ప్రకాష్ తాలూరి రామారావు, వివిధ హోదాలలో గల అధికారులు తదితరులు పాల్గొని లక్ష్మి చిత్రపటానికి అంజలి ఘటించారు. బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి గిరిబాబు వారి సతీమణి మాచిన పేట మాజీ సర్పంచ్ భారతి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# నియోజకవర్గ అభివృద్ధే 'కూనంనేని'ఎజెండా

### కార్పొరేషన్' ఏర్పాటుపై కూనంనేని కృషిని ప్రతిఒక్కరు అభినందించాల్సిందే

### ఇక అభివృద్ధి వైపు అడుగులేద్దాం

### సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం

### సీపీఐ ఆధ్వర్యంలో కూనంనేని చిత్రపటానికి పాలాభిషేకం




**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)-** నియోజకవర్గ అభివృద్ధే 'కూనంనేని' ఎజెండా అని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. కొత్తగూడెం, పాల్వంచ జంట పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామాలను కలుపుతూ రాష్ట్ర ప్రభుతం కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై సీపీఐ శ్రేణులు హర్షం వ్యక్తంచేశారు. కార్పొరేషన్ ప్రకటన వెలువడటంతో సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం సంబరాలు జరిపారు, ఎమ్మెల్యే కూనంనేని చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలకు జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెం కార్పొరేషనుగా మార్పు చెందుతుండటంతో నగరాలకు ధీటుగా అన్నిరంగాల్లో అభివృద్ధి చెంది అవకాశాలు మెరుగుపడే అవకాశాలు ఏర్పడనున్నాయినీ, కార్పొరేషన్ ఏర్పాటుపై పట్టుబట్టి సాధించిన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుకు అభినందనలు తెలిపారు. కార్పొరేషన్ ఏర్పాటు ఎమ్మెల్యే కూనంనేని కల అని, కార్పొరేషన్ ఏర్పాటుపై దృష్టి సారించిన కూనంనేని ఏడాది కాలంగా ప్రభుత్వ పెద్దలతో జరిపిన చర్చలు, సంప్రధింపులు ఫలితాన్నిచ్చాయని అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటై వల్ల జంటపట్టణాలు, సుజాతనగర్ మైదాన ప్రాంత గ్రామాలతోపాటు పరిసర ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి సాధిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, వీ పద్మజ, ప్రజాసంఘాల నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శేనగరపు శ్రీనివాసరావు, ఇట్టి వెంకట్రావు, మన్నె వెంకన్న, ఎస్ ఏ రెహమాన్, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, జకరయ్య, కోటి నాగేశ్వరావు, బీవీ సత్యనారాయణ, కరీం, కృష్ణ, ఆదినారాయణ, బిల్ల రంగయ్య, ఎస్ కే లాల్ పాషా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో ఐటిఐ విద్యార్థులకు అప్రెంటిస్ కౌన్సిలింగ్

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం ఏరియాలోని మైనింగ్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ (ఎం.వి.టి.సి) ఐటిఐ విద్య లో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు సింగరేణి లో అప్రెంటిస్ కొరకు దరఖాస్తులను చేసుకున్నారు వారికి ఎం.వి.టి.సి ఆధ్వర్యంలో శనివారం కౌన్సిలింగ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటిఐ ఉత్తీర్ణత పొంది సింగరేణి సంస్థలో అప్రెంటిస్ కొరకు దరఖాస్తులను చేసుకున్న విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వారికి ఒక సంవత్సరకాలం పాటు ఈ అప్రెంటిషిప్ ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలన్నారు. అలాగే ఈ అప్రెంటిషిప్ వారి భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. అలాగే విద్యార్థులు అందరూ శ్రద్ధగా, క్రమశిక్షణ, సమయపాలన, ఆసక్తితో హాజరై వారికి కేటాయించిన పనులను నిర్వహించాలని మరి ముఖ్యంగా రక్షణతో పనులను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సెలింగ్ కమిటీ సభ్యులు డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డిజిఎం(ఐఈ) ఎన్.యోహాను, ఎంవిటిసి మేనేజర్ జి లక్ష్మణ్,



హెచ్.ఆర్.డి డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు రామ్ మోహన్ డి(ఈ,ఎం), శంకర్ రెడ్డి ఎస్ఈ (ఐఈడి), కృష్ణ, డివైపిఎం (ఐ.ఆర్, పి.ఎం), జి.కిరణ్ మై, ఎం.వి.టి.సి అధికారులు కలవాల చంద్రశేఖర్, ఎం.అశోక్ కుమార్, బి.రవీందర్, దుర్గాప్రసాద్, అశోక్ కుమార్, ఎ. సాహితీ,కౌన్సిలింగ్ కొరకు హాజరైన విద్యార్థులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ప్రకటన అసంబద్ధమైనది

### చట్టపరమైన సమస్యలకు పరిష్కారం చూపాలి

### బౌగోలికంగాను స్పష్టత లోపించింది

### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** ప్రభుత్వం ప్రకటించిన కొత్తగూడెం కార్పొరేషన్ ప్రకటన గందరగోళంగా అస్పష్టంగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మంచికంటి భవన్ లో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్ట పరమైన సమస్యలకు పరిష్కారం చూపకుండా కార్పొరేషన్ ప్రకటన చేయడం వలన ఉపయోగంలేదని అభిప్రాయపడ్డారు. పాల్వంచ మున్సిపాలిటీ ఏజెన్సీలో 1/70 పరిదిలో ఉందని ఎన్నికలు జరపడం లేదని చట్ట పరమైన ఈ అంశం పట్ల ప్రభుత్వం స్పష్టత ఇవ్వకుండా కార్పొరేషన్ ఏర్పాటు అనేది అసంబద్ధంగా ఉందన్నారు.ఇప్పటివరకు ఎన్నికలు జరపని పాల్వంచను కార్పొరేషన్ లో కలపడం వలన ఇప్పటికే పాలకవర్గం ఉన్న కొత్తగూడెం సుజాత నగర్ లలో ఎన్నికలు జరపకుండా అధికారుల పాలన తీసుకురావడం ప్రభుత్వ ఉద్దేశమా అని ప్రశ్నించారు. అభివృద్ధి కోసమే కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లైతే కొత్తగూడెం కి ఇరువైపులా ఉండి అభివృద్ధి చెందుతున్న చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాలను వదిలేసి సుజాత నగర్ పాల్వంచ మండలాలు కలపడం బౌగోళికంగా కూడా లోప భూయిష్టంగా ఉందని అన్నారు. ఏజెన్సీ చట్టాల వలన ఈ మండలాలు కలపకపోతే ఏజెన్సీలో 1/70 చట్టం వలన పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు జరపడం లేదని అలాంటపుడు పాల్వంచను కార్పొరేషన్ లో కలపడానికి హేతుబద్ధత ఏంటి అని ప్రశ్నించారు. రూరల్ ప్రాంతంగా ఉన్న సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామపంచాయతీలు కార్పొరేషన్ లో కలపడం వలన ఉపాధి హామీ పథకం దెబ్బతింటుందని పూర్తిస్థాయి అర్బన్ స్వభావం రాని సుజాత నగర్ మండలాన్ని కార్పొరేషన్ లో కలపడం వలన ప్రజలపై పన్నుల భారం కూడా పెరిగే అవకాశం ఉందని ఆయన ఆరోపించారు. చట్టపరమైన సమస్యలకు పరిష్కారం చూపించే విధంగా ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించకపోవడం వలన ప్రజలలో అనేక రకాల అనుమానాలకు అవకాశం ఏర్పడుతుందని అందుకని శాస్త్రీయ పద్ధతిలో కార్పొరేషన్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని సూచించారు.లేని పక్షంలో ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, రాజకీయ నాయకుల అభివృద్ధి కోసమే కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు అవుతుందని ఆరోపించారు. కార్పొరేషన్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు సమస్యలు ఏమిటి అని చర్చించడానికి అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేయాలని అందుకు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రాజకీయ పార్టీల అభిప్రాయం కూడా తీసుకుని ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మచారి లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న వెంకటరెడ్డి



### లక్ష్మి చిత్రపటానికి నివాళి, గిరిబాబు కుటుంబానికి పరామర్శ

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండలంలోని మాచినేనిపేట తండాలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు మాతృమూర్తి లకావత్ లక్ష్మి పెద్దకర్మ(ఇష్ట బంతి) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, హాజరై లక్ష్మి చిత్రపటానికి నివాళులర్పించారు. గిరిబాబును, తండ్రి దస్రు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలొ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ విజయ బాయి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు యల్లంకి చిన్న నాగేశ్వరరావు, నర్వినేని పుల్లారావు, వేల్పుల నరసింహారావు, లేళ్ల గోపాలరెడ్డి, మల్లెల నాగేశ్వరావు, సపవత్ నరేష్, హరి, మద్దిశెట్టి వంశీ,అమృ,లచ్చునాయక్,తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ కు ఘన సన్మానం

### రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పోదేం వీరయ్య

### అటవీశాఖ కార్పొరేషన్ చైర్మన్



**పాల్వంచ , సూర్య(మేజర్ న్యూస్)-** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ జన్మదిన సందర్భంగా ఆదివారం పాల్వంచలోని మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా పూర్ణ టీ సెంటర్ లో గద్దల అభిమానులు మండల కాంగ్రెస్ నాయకులు జన్మదిన వేడుకలను నిర్వహించారు,ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్, భద్రాద్రి జిల్లా డిసిసి అధ్యక్షులు పోదేం వీరయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ ముఖ్య అధితిగా పాల్గొని గద్దల రమేషను శాలువతో సత్కరించి కేక్ కటింగ్ చేపించారు. ఈ సందర్భంగా అటవీశాఖ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు భవిష్యత్ లో అనేక పదవులు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు గద్దల రమేష్ కు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్తగూడెం ఏరియాలో లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో బొమ్మల కొలువు





**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఏరియాలో రుద్రంపూర్ లోని ఆర్.సి.ఓ.ఎ క్లబ్ లో లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో బొమ్మల కొలువును కొత్తగూడెం ఏరియా సేవ అధ్యక్షురాలు జి. మధురవాణి షాలేం రాజు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డి. హరిణి సత్యనారాయణ రావు, జి. సునీత వేంకటేశ్వర రెడ్డి, ఎన్. కల్యాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం లేడీస్ క్లబ్ సభ్యులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అందరినీ అలరించారు.ఈ బొమ్మల కొలువును కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు సందర్శించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు మాట్లాడుతూ సింగరేణిలో అన్ని మతాలవారు హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు సామరస్యంతో అన్నదమ్ములలా కలిసి మెలసి ఒకే కుటుంబం ఒకే లక్ష్యం, భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని తెలిపేందుకు ఈ బొమ్మల కొలువు కార్యక్రమము నిర్వహించుకోవటం సంతోషకరంగా ఉందని తెలియజేసారు. అనంతరం లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు జి. మధురవాణి షాలేం రాజు మాట్లాడుతూ వారి క్లబ్ టీం సభ్యులు ఎంతో అద్భుతంగా, అందంగా ఈ బొమ్మల కొలువును తీర్చి దిద్దారని ప్రసంశించారు. అలాగే ఈ బొమ్మల కొలువులు కార్యక్రమంలో బొమ్మలను ఇలా అమర్చడం ద్వారా మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు తెలియజేయుటకు, మన కట్టడలను, వివరించుటకు వాటిని పాటించుటకు ఈ బొమ్మల కొలువు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ సందర్బంగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న వారికి జ్ఞాపికలు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో సుమతి రాంచందర్, రామ కృష్ణయ్య, జి. పద్మజా కోటిరెడ్డి, ఉష ప్రహ్లాద్, విజయ సోమశేఖర్, కొత్తగూడెం లేడీస్ క్లబ్ సెక్రెటరీ సునీత మురళి, లేడీస్ క్లబ్ సభ్యులు ధనలక్ష్మి శ్రీనివాస్, హేమలత మురళి,లత ఉపేందర్, అనుపమ కిషోర్ బాబు, హేమలత మురళి, ఇతర కొత్తగూడెం ఏరియా లేడీస్ క్లబ్ సభ్యులు, సత్తుపల్లి లేడీస్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగులు పదవి విరమణ అనంతరం ప్రజాసేవ చేయాలి

### రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల




**పాల్వంచ , సూర్య(మేజర్ న్యూస్)-** ఉద్యోగులు తమ పదవి విరమణ అనంతరం ప్రజాసేవ చేయాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక కేటీపీఎస్(ఓ అండ్ ఎం) లో గత 28 సంవత్సరాలుగా వివిధ హోదాలలో పనిచేసి, మొదటి గ్రేడ్ ఫోర్ మన్ గా పదవి విరమణ చేస్తున్న గుర్రం వెంకటరత్నం రిటైర్మెంట్ సందర్భంగా అభినందన, సన్మాన సభ ఏర్పాటు చేశారు. పాల్వంచ మండల పరిధిలోని జగన్నాధపురంలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సన్మాన సభలో కొత్వాల మాట్లాడుతూ గుర్రం వెంకటరత్నం కేటీపీఎస్ లో అంచెలంచెలుగా ఎదిగి ఫోర్ మన్ గా, ఉత్తమ కార్మిక నేతగా గుర్తింపబడ్డారన్నారు. కార్మికుల సమస్యల పట్ల ఆయన చురుకుగా పాల్గొన్నారని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, కాంగ్రెస్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కందుకూరి రాము, కాపా శ్రీను, చిన్న పండు, పైడిపల్లి మనోహర్, కార్మిక నాయకులు చారుగుండ్ల రమేష్, తోట కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కష్టమైన ఇష్టంగా చదవాలి

### సింగరేణి విద్యాసంస్థల విద్యార్థులకు పలు రకాల సూచనలు

### ఎస్ఎస్సి, ఇంటర్ విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి

### చదువుతోనే ఉన్నత శిఖరాలను చేరుకుంటారు

### సింగరేణి సి అండ్ ఎండి బలరాం సూచనలు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) -** సింగరేణి విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు కష్టమైన ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సింగరేణి సీఎన్ఎండి బలరాం పలు సూచనలు చేశారని ఆ విద్యాసంస్థల సెక్రెటరీ గుండా శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎండీ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థలో, ఎస్ఎస్ సి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పలు సూచనలను వెల్లడించారని తెలిపారు. సింగరేణి విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలన సూచించినట్లు తెలిపారు. సిఎండి ఆదేశాల మేరకు పాఠశాలలో అదనపు తరగతులు, ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత దృష్టి, తరచుగా పునర్ విమర్శ, చేసుకునే విధంగా చర్యలు చేపడుతున్నామని శ్రీనివాస్ తెలిపారు. ప్రతి విద్యార్థి అధ్యయన ప్రణాళికలు చేసుకోవాలన్నారు. అలాగే ఒత్తిడి లేని విద్యా పద్ధతులు శిక్షణ, ఏకాగ్రతను పెంచే పద్ధతుల్లో బోధన, చేసుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహార ప్రణాళిక, ముఖ్యమైన అంశాలపై ఎక్కువ దృష్టి పెట్టాలని సూచించారు. పరీక్ష సరళి ఎప్పటికప్పుడు విశ్లేషించుకోవాలని, పరీక్షలు రాసే సమయంలో అభ్యాసం పై కూడా దృష్టి పెట్టుకోవాలన్నారు. అలాగే అప్పటికప్పుడు ప్రేరణ తరగతులను కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇలా 12 అంశాలపై ప్రతి విద్యార్థి దృష్టి సారించినట్లయితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకునే అవకాశం ఉంటుందని సి అండ్ ఎండి బలరాం సూచించినట్లు తెలిపారు.

